A-000176

Vol. IV
No. 1

17th June, 1967.
(Saturday)
27th Jyeshtha, 1889 S. E

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Announcement :

re : Arrest and release of Sri Bhupathiraju Vijayakumar Raju, M. L. A. .. 1

Oral Answers to Questions .. 1

Written Answers to Questions .. 28

Business of the House .. 35

Condolence Motion :

re: Demise of Sri Pusiliri Kodanda Ramiah, Former Member of the Legislative Assembly (Adopted) .. 36

re: Demise of Sri J. T. Fernandez, Former Member of the Legislative Assembly (Adopted) .. 41

Point of Information :

re : Vth Steel Plant. .. 43

Business of the House: .. 44

Statement by the Minister for Revenue : .. 45

re: Land Revenue System

Papers laid on the Table.

Amendment of the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 .. 54

Amendment to Rule 102 of the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 .. 54

[P.T.O.]

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS.

Papers laid on the Table—*(Contd.)*

Amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 .. 55

Annual Financial Statement for 1967-68 and supplementary financial statement for 1966-67 of the Andhra Pradesh State Electricity Board .. 55

Rules issued under Andhra Pradesh Public Libraries Act, 1960 .. 55

Business of the House : .. 55

Government Motions :

Election to the State Library Committee (Adopted) .. 56

Election to the Board of Industries (Adopted) .. 56

Government Resolutions :

re: Elections to the Zonal and Divisional Railway Users' Committees (Adopted) .. 58

Government Bills :

The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 1967. (Introduced.) .. 62

The Andhra Pradesh Medical Practioners Registration Bill, 1967. (Introduced.) .. 63

The Andhra Pradesh State Aid to Industries Bill, 1967. (Introduced.) .. 63

The Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967. (Introduced.) .. 63

The Andhra Pradesh Stamp (Increase of Duties) Bill, 1967. (1st Reading not concluded) .. 64

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Fourteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 17th June 1967.

The House met at Half past Eight of Clock.

[*Mr. Speaker in the Chair*]

ANNOUNCEMENT

re: -ARREST AND RELEASE OF SRI BHUPATHI RAJU VIJAYAKUMAR RAJU, M. L. A.

Mr. Speaker :—I am to inform the House that I have received intimation with regard to the arrest of Sri Bhupathi Raju, Vijayakumar Raju, M. L. A., under Sec. 7 (1) (a) of the Criminal Law Amendment Act on 24-5-1967 in connection with the recent strike of the Employees of the Road Transport Corporation and was released on bail on 31-5-1967.

Sri T. Nagi Reddy (Anantapur) :—Mr. Speaker, Sir, may I know whether after the withdrawal of the strike and after having expressed confidence in the Chief Minister, the case has been withdrawn on the Hon'ble Member also ?

Mr. Speaker :—I have no information so far as the withdrawal of the case is concerned. From the information which I have eceived, he was arrested and was in custody for some days. Later on, he was released on bail and this fact has been brought to my notice. That is all. I do not know about the stage at which the case now stands.

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—I will find out and let the House know to-morrow, Sir.

ORAL ANSWERS TO QUESTIONS

Declaration of assets by Ministers

1—

* 56-(C) Q.—Sri C. V. K. Rao (Kakinada) :—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether the present Council of Ministers have declared their assets and properties ; and

(*b*) whether the Government propose to reduce the salaries of the Ministers ; if so, when ?

Sri K. Brahmananda Reddy :—(*a*) Action has been taken to obtain the declarations from the Ministers.

(*b*) The Chief Minister and all other Ministers have agreed for a voluntary reduction of 10% of their salaries during 1967-68.

శ్రీ సి.వి.కె. రావు :—ముఖ్యమంత్రిగారు తమ మంత్రివర్గంలోకి మంత్రులను తీసుకొనేటప్పుడు వారియొక్క చరిత్ర తెలుసుకొనేటప్పుడు, మొదట్లో వారి ఆస్తిపాస్తుల వివరాలు, వారి స్థోమతలు తెలుసుకొనడానికి ప్రయత్నం చేయరా ? లేక తదుపరి అవి ఆలోచిస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారిని తీసుకొనేటప్పుడు, మాకు general గా తెలుసు, కనుక తీసుకొంటాము. తరువాత వారిని declaration of assets and liabilities ఇవ్వమని అడుగుతాము.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— ఒకవేళ ఈ మంత్రులు joint family లో ఉంటె, ఆ ఆస్తిపాస్తులు విభాగాలు కాకపోతె మరి ఆ మంత్రులయొక్క ఆస్థిపాస్తులు వివరాలు ప్రత్యేకంగా తీసుకోడానికి సాధ్యం అవుతుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అటువంటివి ఉన్నప్పుడు, మొత్తము ఆ joint family ఆస్థి ఎంత, వాళ్లు ఎంతమంది అన్నదమ్ములు ఉన్నారు, ఆ వివరాలు అన్నీ ఇస్తారు.

శ్రీ ప్రగడ కోటయ్య :— దానివల్ల ప్రయోజనం ఏమి ఉన్నది. ఆ ఆస్థి మొత్తంగా తీసుకొనేటప్పుడు, మిగతాసభ్యులు వాళ్ల ఆస్థులు పెంచుకోడానికి కావలసిన ప్రయత్నాలు చేస్తూఉంటారు. కనుక దానివల్ల ప్రయోజనం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రయోజనం ఉన్నదండి.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, గత అసెంబ్లీ సమావేశంలో చేసిన సూచనను ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. మంత్రులయొక్క ఆస్థి పట్టికలు, M. L. As. యొక్క ఆస్థి పట్టికలు సేకరించాలని, దానిని ప్రజల దృష్టికి తీసుకురావాలని ఒక అంగీకారానికి వారు వచ్చారు. దాన్ని గురించి ఏదైన చర్య తీసుకొంటున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మనం పార్టీల ద్వారా తీసుకోవడం, ఏ పార్టీ వారు ఆ పార్టీవారిది తీసుకోవడము. ప్రజల దృష్టికి తీసుకురావడం కాదు. వారి assets and liabilities declare చేసి మన స్పీకరుగారి దగ్గరనో, ఇంకొకచోటనో deposit చేసి ఉంచడము.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఇప్పుడు ఆస్థిపాస్తుల పట్టికను తయారుచేయడానికి ఏదైనా ఒక time limit పెట్టి ఆ లోపల తయారుచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అది బాగానే ఉంటుంది. బహుశా కొద్ది రోజులలో మనము నలుగురము కలిసి ఒక పద్ధతి గురించి మాట్లాడుకొందాము.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :— ఇది, ఈ 2, 3 సంవత్సరాల నుంచి జరుగుతూ ఉన్నదని అంటున్నారు. ఇది ఇప్పుడు ఉన్న మంత్రులు, M. L. As. గురించే కాకుండా, మాజీ M. L. As. యొక్క కూడా వాళ్లు ఎప్పటినుంచి వచ్చారో అప్పటి ఆస్తులు తరువాత వాళ్ల ఆస్తులు ఏమి పెరిగినాయో, అదేవిధంగా మంత్రుల యొక్క ఆస్తులు గురించి వివరాలు సేకరించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పాత మెంబర్లు అంటె, ఇప్పుడు ఉండే మెంబర్లే కదండీ; వాళ్ల విషయమూ, పాత మంత్రులు ఉంటె వాళ్ల సంగతికూడా ఉంటుంది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— అధ్యక్షా, మంత్రివర్యులకు ఇళ్లు ఉన్నాయి. ఇప్పుడు ఈ city 40 చదరపుమైళ్ల విస్తీర్ణము ఉన్నది. అటువంటప్పుడు సభ్యులు ఎంతో శ్రమపడి ఒక మంత్రిగారిని చూడాలంటే, 10 రూ.లు Taxi పెట్టుకొనో, లేక 2 రూ.లు ఇచ్చి రిక్షా ఏర్పాటుచేసుకొనో వెళ్లవలసియుంటోంది. కనుక సభ్యులందరికి అనుకూలంగా, అందుబాటులో ఉండేటట్లు మంత్రులందరికి M. L. As. Quarters లోనే వసతి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. Chief Minister గారికిమాత్రం ప్రత్యేకంగా ఒక భవనం ఉండవలసిందే. ఎందుకంటె వారి దగ్గరికి guests చాలా మంది వస్తూఉంటారు, ఇంకా వారికి అనేకమైన కార్యక్రమాలు ఉంటాయి. కాని మిగతా మంత్రులందరూ కూడా M.L.As. Quarters లోనే ఉండడానికి తగిన ఏర్పాటుచేస్తే చాలా డబ్బుకూడా మిగులుతుంది. ఇప్పుడు ప్రభుత్వము పొదుపు అంటున్నారు, ఉద్యోగాలలో కూడా 10 per cent తగ్గించాలని అంటున్నారు కాబట్టి మంత్రులకు ఈ విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దీనికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మంత్రులు అక్కడ ఉండవచ్చు, ఉండకూడదని ఎక్కడాలేదు. కాని, వారు function చేయడం కొంచెము కష్టము. అయినా గౌరవ సభ్యులు చాలా దూరమునుంచి ఖర్చులు పెట్టుకొని రావడం కష్టమవుతుంది అంటున్నారు కాబట్టి, గౌరవ సభ్యులు మంత్రులను ఇక్కడ అసెంబ్లీలో ఉన్నప్పుడు చూడవచ్చు. లేక వారి ఆఫీసులోనే చూడవచ్చు. ఎందుకంటె మంత్రులు కూడా ఊరిలో ఉన్నప్పుడు regular గా ఆఫీసుకు వస్తూఉంటారు కాబట్టి వారిని ఆఫీసులోనే చూస్తే ఆ Taxi charges అవన్నీ తక్కువ అవుతాయి.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— ఈ పాత M. L. As. కాదండి. మాజీ M. L. As. అంటే 47కు పూర్వం ఉన్నటువంటి వారి అప్పటి assets 47 తరువాత ఇప్పటివరకు, ఉన్నటువంటి assets, తరువాత మాజీ మంత్రులవి కూడా, అప్పుడు ఉన్నవి, ఇప్పుడు ఉన్నవి code of conduct క్రింద అవన్నీ ఎప్పుడు ప్రకటించారు. ఇప్పుడు ఉన్న ఆస్తిపాస్తులు ఎంత, ఈ code of conduct క్రింద ఇప్పుడు ప్రకటిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ..ప్రకటించడం కాదండి point. ఎప్పుడో 1947 నుంచి చెప్పలేను, ఇప్పుడు ఉన్నటువంటి సభ్యులు కానివ్వండి, మంత్రులుకానివ్వండి

వారి ఆస్థిపాస్తులను declare చేసి ఒకచోట మనము ఉంచడం, అంతేగాని publication కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : — వీళ్ల ఆస్థుల జాబితా మీ దగ్గర ఉంచుతామని అన్నారు. ఏదో will సంతకం చేసినట్లు, ఇవి ఉన్నాయని చెప్పడంకాదు. ఇప్పుడు మీరు 10 per cent తగ్గించుకొంటామని అన్నారు. కాని మంత్రులు వాళ్ల భవనాలు వెయ్యి రూపాయలకు, 1500 రూ.లకు అద్దెలకు ఇచ్చే టటువంటి ప్రయత్నం చేస్తున్నారు. కనుక 10 per cent తగ్గించుకోవడమే కాదు. వారు ఇతర ఖర్చులు ఇతర ఆడంబరాలు కూడా తగ్గించుకోవానికి కూడా ప్రయత్నం చేయాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఉన్నవాళ్లు ఎవరూ అద్దెకు ఇవ్వడం లేదండి. ఇప్పుడు కొంతమంది వారి స్వంత ఇళ్లలోనే ఉన్నారు. అంతేగాని వారు అద్దెకు ఇచ్చినట్లు నాకేమీ కన్పడడం లేదు.

శ్రీ జిన్న మల్లారెడ్డి (పెద్దపల్లి) :—ఈ మంత్రులు తమ వేతనాలలో 10 per cent తగ్గించుకోవడమనేది తాత్కాలికమైనదా లేక permanent అయినదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పుడు 1967-68 సంవత్సరంలో 10 per cent reduction అని చెప్పినాము. దాని తరువాత చూస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంటు అద్దె ఎక్కువ పే చేస్తోంది. అవి ఇక్కడనుంచి వెళ్లిన మంత్రులే తీసుకొంటున్నారు. అది రిట్రెంచ్‌మెంటులోకి వస్తుందా ? 10% cut, లేక austerity లోకి వస్తుందా ? ఆడంబరంలోకి వస్తుందా ?

Sri K. Brahmananda Reddy :–That presumption is not correct.

శ్రీ టి. నాగిరెడ్డి :—మంత్రుల ఆస్థిపాస్తుల వివరాలు స్పీకర్‌గారి వద్ద పెట్ట వచ్చును. That is a reasonable proposal. అవి ఎవరికి అవసరమైనప్పుడు వారు పెరూజ్ చేయడానికి అవకాశం ఉండాలికదా ? లేకపోతె దాని అవసరం ఏమి ఉంటుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది పెట్టితే, supposing ఎప్పుడైనా మనకు serious allegations వచ్చి దానిని ఎంక్వైరీ చేసుకోవలసివచ్చినప్పుడు తప్పకుండ అది తీసిచూస్తారు. అట్లా పనికి వస్తుంది. కాని యింకొక విధంగాకాదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ ఆస్థిపాస్తులు ఎంతెంతో ఎవరిమట్టుకు వారు తెలియజేసే దానికి తీసుకునే పరిస్థితిలో ఉండేటట్లయితే వాస్తవికత కాదు. ఎందుచేత నంటే-ధనబలంమీద అధికారబలం ఉందని మనకు స్పష్టంగా తెలుసు. అందువల్ల మంత్రుల ఆస్థిపాస్తులు ప్రకటించినప్పుడు సరిగా ప్రకటించారా లేదా అనే అంశంపైన ప్రతిపక్షాల నుంచి కమిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ? చీఫ్ మినిస్టరుగారు చెప్పారు అందరి ఆస్తిపాస్తులు తెలుకొనడం మంచిది. M.L.A's కి ఈకాలంలో ధనాపేక్షతో లాభాలతో ఎక్కువ కాకుండ యితర ప్రతిపక్షాలతో ఒక కమిటీ వేసివిచారించ వచ్చును. దీనికి అంగీక

రిస్తారా లేదా అని అడుగుతున్నాను—10% Cut పెట్టి యీనాడు అనేకమందిని నిరుద్యోగులను చేసిన పరిస్థితిలో మంత్రులు తమ జీతాలను M.L.A's జీతాలతో సరైన స్థాయిలోకి తేవడానికి ఆవిధంగా త్యాగం చేయడానికి పునుకుంటారా ?

Mr. Speaker :—There may be a number of people willing to work as Ministers without salaries.

(Laughter)

In all these things, there is no point in imposing restrictions. You must leave it to the good sense. To live in Society, the Government might pass laws.......

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది ప్రతిసారి యిక్కడే కాదు. చాలా అసెంబ్లీలలో యీ ప్రశ్న వస్తూఉంటుంది. ఇది నా personal అభిప్రాయంలో గ్యాలరీ క్వశ్చన్ తప్ప యింకొక విధంగా కాదు. ఎందుకంటే ....

శ్రీ సి. వి. కె. రావు : —నేను అభ్యంతరం చెబుతున్నాను—యిది గ్యాలరీ క్వశ్చన్ అంటే—మంత్రిగా వారు మాట్లాడుతున్నపుడు మంత్రిగా వారు సమాధానం చెప్పాలి. ఆస్తిపాస్తులు ప్రకటించాలి. ఇది advertisement కు ప్రచారానికి చేస్తున్నారని చెప్పడం అగౌరవ పరచడం అవుతుంది.

M . Speaker :—Why should he unnecessarily get excited ? Please hear the Chief Minister.

Sri C. V. K. Rao :—This creates a very wrong impression Sir, n the country.

Mr. Speaker :—What we have said will not go throughout the country.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —నేను చెప్పేది వినండి. నిన్ననే కొద్దిగా వర్షం వచ్చి చల్లపడింది. నా పాయింట్-తమకు తెలియనిది కాదు. మంత్రులు 1 వెయ్యి రూపాయలు జీతం తీసుకునేదానిలో income tax వగైరా పోయిన తరువాత —తక్కువే మిగులు తుంది. It is itself a considerable sacrifice—మనం వూరికే అది తగ్గించుకోండి, యిది తగ్గించుకోండి అని అనడం సులభమే. ఒకవేళ చేయాలంటే యితర resources వున్నవారు చేస్తే చేసుకోవచ్చు కూడ. దానివల్ల పెద్ద బ్రహ్మాండమైనది జరుగుతుందనడం పొరపాటు. ఇప్పుడు 10% మేము Cut పెట్టుతున్నాము అంటే—మనకు యిప్పుడు financial stringency చాలా ఎక్కువగా ఉన్నది. అనేక యితర చర్యలు తీసుకొంటున్నాము. ఇది కొంత sacrifice అయినప్పటికీ ఒక సైకలాజికల్ అట్మాస్ఫియర్ క్రియేట్ చేసుకోవాలనే ఉద్దేశంతో చేసిందేగాని దీని వల్ల పెద్ద sacrifice చేస్తున్నామని వెనక 1920లో జైళ్లకు పోయినప్పుడు అటువంటి త్యాగాలు చేశామనే భావనలేదు. To create psychological atmo phere—దాని కోసం చేసుకొన్న విషయం తప్ప ఇంకొకటి కాదు. అందుకని 250 తగ్గించు కొన్నాము. లేక 300 తగ్గించుకొన్నాము, 100 తగ్గించుకొన్నాము అన్నంత మాత్రాన State Exchequer కు benefit అవుతోందని దానివల్ల ఏదో వస్తోందని భావించడంలేదు. తరువాత, వారు ఏదో కమిటీ వేయమన్నారు—I rule it out.

శ్రీ టి. నాగిరెడ్డి :—నేను ప్రశ్న వేసినప్పుడు యీ assets and liabilities అనేవి అవుసరం అనుకొన్న ప్రతియొక్కరు చూటదానికి అవకాశం ఉండాలని చెప్పినది అందుకే. Assets and liabilities ఒకచోట పెట్టినతరువాత వాటి ఉపయోగం ప్రజలకు అందుబాటులో ఉంచేనే అప్పుడు ఒక serious step తీసుకోవచ్చును. I agree with the Chief Minister that it is just a question for gallery and his answer is for gallery. That is not my intention. My intention is to see that the assets and liabilities of a particular Member or Minister are kept in such a place as to where anybody who wants to see them will be able to see them and thereby judge as to what is happening to his own property in future. Would he agree to this proposition ?

Sri K. Brahmananda Reddy :—No, Sir. ఇప్పుడు Public servants కు కూడ ఉంటుంది కొంతవరకు, Point ఏమంటే—on entering office as a Member or as Minister or as anybody, he should declare his assets and liabilities. Supposing serious allegations come, then it becomes necessary and certainly he will look into and see what his assets were then and what his assets are now and how many of them are due to ordinary circumstances and how many are not and whether any additions are due to malpractices etc. అది కనుక్కొనుటకు వీలవుతుంది గాని— not to be published. That does not help.

Sri T. Nagi Reddy :—Why should we be afraid of public perusal of the assets and liabilities ? I want to know.

Sri K. Brahmananda Reddy :—It is not a question of being afraid of anybody. What is the purpose ? It is not of being afraid of anybody. Nobody is afriad of anybody. After all, in a limited sphere every Assembly Member's property or a Minister's property is known.

ఇవాళ ఎవరికి ఎంత ఉన్నదో, అక్కడ ఆ ప్రాంతంలో, ఆ జిల్లాలో సాధారణంగా తెలిసేఉంటుంది.

VERIFICATION OF ANTECEDENTS

2—

* 66 Q.—Sri P. Subbaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the procedure of the verification of antecedents of the candidates before appointment is given up by the Government ; and

(b) if so, when it is going to come into force ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir. (b) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :—Antecedents verification అనే కారణంగా ఎంతో అర్హత ఉన్నవారికి కూడ ఏదో political party తో సంబంధం ఉన్నదని వచ్చే రిపోర్టును ననుసరించి ఉద్యోగాలు యివ్వడం లేదు. దీనిని రద్దు చేసుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లేదని మనవి చేశాను. ఇక్కడ point—political party అనేది కాదు. అతని antecedents ఏమిటి ? సంగతి సందర్భం ఏమిటి ? – అనేది తెలుసుకొనడం మంచిదే కదా ?

శ్రీ పి. సుబ్బయ్య :—అట్లా కాదు. కనిగిరిలో ఒక టీచరు—ఆయన కమ్యూనిస్టు పార్టీకి సహాయం చేశాడని, ఆయన అయిదారు సంవత్సరాలు పని చేసిన తరువాత కూడ ఉద్యోగం నుంచి తీసేశారు. రాష్ట్రం మొత్తం మీద ఎన్నో ఘటనలు ఉన్నవి. అట్లాంటప్పుడు యీ verification ఎందుకు ? దానివల్ల జరిగే వ్యవహారం ఏమిటి ? Non-Congress Governments—బెంగాల్, కేరళలో యిది పనికిరాదని తీసేశారు. అట్లాంటిది యిక్కడ ఎందుకు మీరు అవలంభించరు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది నాకు తెలియదు. వారు ఏమేమో చేయవచ్చును. వారి యిష్టం. మనకు సంబంధించినంతవరకు యిది ఉండటం మంచిది. After all—services లో మనమందరం ఆశించేది— they should not be active members of any political party.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ verification అనేది—political affiliations eliminate చేయడానికా ? లేక వారి character, conduct, చూడటానికా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Allround—character, అన్నీ ఉంటాయి.

శ్రీ సి. వి కె. రావు : -ప్రత్యేకంగా దీనివల్ల లాభం ఉంటుందని అనుకోను. ఒక వ్యక్తి ఉద్యోగానికి వచ్చినప్పుడు ప్రభుత్వానికి serve చేయడానికి వస్తాడు. నిజానికి, కొన్ని పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు యీ verification system పెట్టినప్పుడు ఆ పార్టీలో అధినేతలను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతో ఆ పార్టీకి యితర పార్టీలకు ఉన్న సంఘర్షణ ఆధారం చేసుకొని తప్పుడు రిపోర్ట్సు రావటం, దానివలన సమర్థవంతులైన వారిని ఉద్యోగంలోకి తీసుకోకపోవడం జరుగుతోంది. అందుచేత యీ అరాచక పద్ధతి మానేస్తారా, లేదా, అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ presumption తప్పు. ఇది అరాచక పద్ధతి కాదు. సక్రమమైన పద్ధతి అవి very few cases—not even one in a thousand. జనరల్‌గా antecedents తెలుసుకోడానికి—అతను ఏమి చేశాడు, ఏమి చేయలేదు. సంగతి సందర్భం ఏమిటి ? Character, Conduct ఎటువంటివని ? తెలుసుకోవడం మంచి పద్ధతి.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, ఇపుడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు ఏ పార్టీకి అఫిలియేషన్ లేకుండా ఉండాలని చెప్పారు. ఉద్యోగంలో ఉండి పార్టీ మెంబర్స్‌గా వర్క్ చేస్తుండే మనుష్యులు ప్రస్తుతం ఉన్నారు. ఇపుడు చాలామంది ఉపాధ్యాయులు ఆవిధంగా ఉన్నారు. అటువంటి విషయంలో ప్రభుత్వం సి.ఐ.డి.ల ద్వారా ఎంక్వయిరీ చేయించి అటువంటి వారిని తీసివేయటానికి ఏదైనా ఆలోచన చేస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చాలామంది ఉన్నారో లేదో కాని, కొంత మంది ఉండవచ్చు. ఏవైతే నోటీసుకు వస్తూ ఉంటాయో, నాచురల్‌గా ఎంక్వయిరీ జరుగుతాయి.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ ఏ పార్టీలో అయినా యాక్టివ్ మెంబర్స్‌గా ఉన్నవారిని ఉద్యోగాలలోకి తీసుకొనే పద్ధతి మంచిది కాదని అన్నారు. అయితే ఎం.ఎల్.ఏలుగా ఉన్నవారిని పబ్లిక్‌ప్రాసిక్యూటర్స్‌గా, జడ్జీలుగా వేసేటపుడు-ఆ యొక్క ఆర్గుమెంట్ నిజం కాదేమో అనిపిస్తుంది. దానిని గురించి ఏమైనా సెలవిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌కు పబ్లిక్ సర్వీసుకు సంబంధం లేదు.

శ్రీ జి. లచ్చన్న:—జడ్జీలుగా వేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కూడ పబ్లిక్ సర్వెంట్ అనే నిర్వచనం గవర్నమెంట్‌లో ఉన్నది అనుకొంటున్నాను.

Sri K. Brahmananda Reddy :—Judges are aopointed on the recommendation of the Chief Justice and the Local Government and the Home Ministry by the President of India.

శ్రీ పి. జంగారెడ్డి (పరకాల):—అధ్యక్షా, ఈ వెరిఫికేషన్ ప్రశ్న వచ్చినపుడు ఈ మధ్యనే నర్సంపేటలో యాకారెడ్డి అనే సూపర్‌వైజర్‌ను పది సం॥ల సర్వీసు ఉన్నవారిని-కమ్యూనిస్టులతో సంబంధం ఉన్నదని చెప్పి, తీసివేయటం జరిగింది. కమ్యూనిస్టు, జనసంఘ పార్టీలకు చెందిన ఎం.ఎల్.ఏ ల తమ్ములకు, వారి బంధువులకు ఉద్యోగాలు ఇవ్వటంలో కూడ యీ కాంగ్రెస్‌వారు పోలీసు అధికారులచేత-జనసంఘం ఎం.ఎల్.ఏ తమ్ముడికి జనసంఘంతో సంబంధం ఉన్నట్లుగా తప్పుడు రిపోర్టులు వ్రాయించి, వ్యవహరించటంవల్ల ఎబిలిటీ ఉన్నవారికి ఉద్యోగం దొరకక పోవటం, దురదృష్టవశాత్తు అపోజిషన్ పార్టీలలో ఉన్నవారి బంధువులకు ఉద్యోగం దొరకక పోవటం జరుగుతున్నది. ఉదాహరణకు వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్‌మన్‌గారు ఎంతో మంది టీచర్స్‌ను-వారికి కమ్యూనిస్టు పార్టీతో, జనసంఘంతో అనవసరమైన సంబంధాలు ఉన్నవని ఊస్ట్ చేయటం జరిగింది. దానిని గురించి ఎంతో ఆందోళన చేసినారు. మేము కోరేది ఏమిటంటే-ఒకవేళ అట్లాంటి సంబంధాలు ఉంటే, ఎక్స్‌ప్లెనేషన్ కాల్‌ఫర్ చేసి, ప్రూవ్‌చేసి చేయాలిగాని-ఊరికే వెరిఫికేషన్ అనేదానికి అర్థం లేకుండా పోతుంది. సి.ఐ.డి రిపోర్టు అంటే-ఏ పార్టీ పవర్‌లో ఉంటే, వారిదే సి.ఐ.డి రిపోర్టు అవుతుంది కాబట్టి, దానిని గురించి ఆలోచించాలని చెబుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మీ అభిప్రాయం పొరపాటు అయినది. దయచేసి ఆ అభిప్రాయం మార్చుకోండి. అసలు-అపోజిషన్‌వారి బంధువులకే ఎక్కువగా వస్తాయి.

ఒక గౌ. సభ్యుడు:—యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ నాకే ఎఫెక్ట్ అయినది 1955 వ సం.లో బై ఎలక్షన్‌లో నేను కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేశాను. అపుడు నేను మద్రాసు స్టేటులో హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు హెడ్‌మాస్టర్‌గా ఉంటే, రిజైన్‌చేసి పోటీ చేశాను. ఓడిపోయిన తర్వాత మళ్లీ నేను

కమ్యూనిస్టుపార్టీ మెంబర్‌షిప్ సీజ్ చేసి తర్వాత నేను మద్రాసు స్టేటులో ఎపాయింట్ అయినాను. 7 సం లు వర్క్ చేశాను. తర్వాత 1961 లో స్వతంత్రపార్టీ తరఫున పోటీచేసి వోడిపోయిన తర్వాత, మళ్లీ జిల్లా పరిషత్‌వారి ఇంటర్వ్యూకు నేను వెళ్లి, డి.ఎస్.సి. కేండిడేట్‌గా సెలక్టు అయిన తర్వాత, సూళ్లూరుపేట పంచాయితీ సమితి స్కూలులో హెడ్‌మాస్టర్‌గా ఎపాయింట్ అయినాను. తరువాత, వెరిఫికేషన్ ఆఫ్ యాంటిసిడెంట్స్ అని చెప్పి—ఎపుడో 1955 లో నేను కమ్యూనిస్టు మెంబరునని చెప్పి—ఊస్టు చేశారు. అసలు అపుడు నాకు మెంబర్‌షిఫ్ కూడ లేదు. అపుడు నేను కేండిడేట్ మెంబరును. నన్ను ఊస్ట్ చేశారు. దానిమీద నేను అపీల్ చేశాను. కాంగ్రెస్ ప్రెసిడెంట్ దగ్గరనుండి సర్టిఫికేట్ తెస్తే నాకు ఉద్యోగం ఇస్తామని జిల్లా పరిషత్ ఛైర్‌మన్‌గారు ఫోర్స్ చేశారు. I was appointed as Headmaster of certain school in Sullurpet Panchayat Samithi. After verification of antecedents, they said I was a Communist Member. గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ రావటంతోటి—It is a sort of ceasing connection with political parties. అటువంటి పరిస్థితిలో వెరిఫికేషన్ లేకుండానే ఎపాయింట్‌మెంట్ ఇచ్చి వారికి అటువంటి బాధలు లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—గౌ. సభ్యులు వారి రాజకీయ చరిత్ర చెప్పారు. సంతోషము. వారు చెప్పిన దానిని బట్టి చూస్తే, వారికి అసలు ఉద్యోగం ఎట్లా వచ్చిందా అని. వారికి ఎపుడూ పాలిటిక్సే అయిపోయె. మొదట కమ్యూనిస్టు పార్టీ; తర్వాత స్వతంత్ర పార్టీ, కేండిడేట్ పార్టీ, కేండిడేచర్ కొరకు పార్టీ.

శ్రీ టి. నాగిరెడ్డి:—పార్టీ కాదండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—వారు చెప్పారు కదా.

శ్రీ టి. నాగిరెడ్డి:—వారు పార్టీ మెంబరుకాదు. కమ్యూనిస్టులు అపుడు తీసుకొన్నారు. కేండిడేట్ మెంబర్‌షిప్‌కు ముందు ఒక ప్లేస్ ఉంటుంది. Unless he is a candidate Member of the Communist Party first, he cannot become a Member of the Communist Party.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి—ఇవన్నీ నాకు తెలియదు. గౌ. సభ్యులకు కమ్యూనిస్టు పార్టీ అయినా, స్వతంత్రపార్టీ అయినా, కాంగ్రెస్‌పార్టీ అయినా జీతాలు ఇవ్వటం వేరు. పబ్లిక్ సర్వీసు వేరు. అది వ్యత్యాసం ఉంది. మన పబ్లిక్ సర్వీసు ఏదైతే ఉన్నదో, అది నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలని, ఏ పార్టీ తోకకు అతుక్కొని ఉండటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని మన అందరి యొక్క అభిప్రాయము. కాబట్టి ఇపుడు జరుగుతున్న పద్ధతి ఏమీ ప్రమాదం కాదండి. బాగానే ఉంది. అది పెద్ద విచక్షణ ఏమీ లేదు. అతని కేరక్టర్, కాండక్ట్ అంతా చూసి చేస్తారు తప్ప వేరు లేదు.

ఒక గౌ. సభ్యుడు:—ఒక పార్టీని వదలుకొన్న తర్వాత ఎపాయింట్‌మెంట్ కొరకు రావటం, బ్రతుకుతెరవుకోసం. పార్టీ పాలసీని వదలిపెట్టి నేను బ్రతకటానికి వస్తున్నాను. నాకు ఉద్యోగం ఇవ్వమని అడిగినపుడు—వారికి ఇంకా పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ ఉన్నదని, యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ అని చెప్పి, నష్టం కలుగ జేయటం నాకు అర్థం కావటంలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి:—యాంటిసిడెంట్స్ తీసుకొని ఉద్యోగంలోకి తీసుకోక పోవటం గురించి ముఖ్యమంత్రిగారు చాలా సమర్థవంతంగా సమర్థించుకొన్నారు. అయితే పంచాయతీ ఎన్నికలలో, సమితి ఎన్నికలలో, అసెంబ్లీ ఎన్నికలలో — ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం తరఫున నిలబడిఉన్న కేండిడేట్స్‌ను ఓపెన్‌గా బలపరచిన సంఘటనలు వేలాది ఉన్నవి. అట్లా బలపరచిన వారిని తీసివేయటం సాధ్యమా ? కదిరి నియోజకవర్గం నుండి పోటీచేసిన వేమారెడ్డిని కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగస్థులు బలపరచి గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ దృష్టికి రాలేదా ? యాంటిసిడెంట్స్ గురించి అంత తీవ్రంగా విచారించే ప్రభుత్వానికి-నేను ఆశ్చర్యపడవలసిందే —

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అనుభవం కలిగిన నాగిరెడ్డిగారికి బాగా తెలుసు. ఉన్నారని-నేను ఒక ఇన్‌సిడెంట్ చెప్పలేను. ఉంటే కొంత అక్కడక్కడ సానుభూతి ఉండవచ్చును. కాని. అపోజిషన్ పార్టీలపైనకూడ ఇంకా ఎక్కువ సానుభూతి ఉన్న పరిస్థితులు కూడ.......

శ్రీ టి. నాగిరెడ్డి:—సానుభూతి వేరు. బహిరంగంగా ప్రచారం చేయటం వేరు.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రభుత్వ ఉద్యోగస్థులను ఉపయోగిస్తున్నామని మంత్రిగారు ఒప్పుకొంటున్నారన్నమాట.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఎవరు ఒప్పుకొన్నారు ?

శ్రీ సి. వి. కె. రావు:—అపోజిషన్‌వారు కూడ ఉపయోగిస్తున్నారని ఏప్పుడైతే అన్నారో........

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అపోజిషన్‌వారు ఉపయోగిస్తున్నారని అన్నాను గాని మేము ఉపయోగిస్తున్నామని చెప్పలేదు. మన అందరి ఎఫర్ట్ ఉండాలి. పబ్లిక్ సర్వీస్‌ను అటువంటి దానిలోకి ఉపయోగించటానికి ప్రయత్నం చేయకూడదు: అసలు వారు కూడ దీంట్లో జోక్యం చేసుకోకూడదు — అనేటటువంటిది మనం నానాటికి డెవలప్ చేసుకొంటూ పోవాలి కాని, ఊరికే ప్రెషర్స్‌వల్ల వారుగాని, వీరుగాని, ఎవరైనాగాని ఉపయోగించటం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

APPOINTMENT OF OMBUDSMAN

3—

* 57-(L) Q.—Sarvasri A. Madava Rao (Nellore) and Pragada Kotaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government propose to appoint an Ombudsman to receive and to enquire into complaints made by the public ;

(b) if so, when ;

(c) if not, the reasons therefor ; and

(d) whether a copy of the details of the Scheme will be placed on the Table of the House ?

Sri K. Brahmananda Reddy :—(a). (b) and (c) : The State Government have no proposol to appoint an Ombudsman for the purpose. But the Central Administrative Reforms Commission in one of its interim reports recommended the setting up of two Ombudsman type of authorities designated 'Lokpal' and 'Lokayukta' to enquire into citizens' grievances.

The State Adminstrative Reforms Committee in one of its recommendations suggested that the institution of Vigilance Commsisioner should be utillised also for the purpose of redressing public grievances.

These recommendations are under consideration of the Government.

(d) Yes, Sir, if and when it is finalised.

శ్రీ పి. కోటయ్య :— Administrative Reforms Committee చేసిన ప్రతిపాదన అమలులోనికి రావడానికి ఎంతకాలం పడుతుంది? దానిమీద త్వరగా నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —ఈ మధ్యనే అనుకున్నాము. Administrative Reforms Committee చేసినవి చాల recommendations ఉన్నాయి. దానిలో చాల important అని మన అసెంబ్లీ భావించినటువంటివి, అసెంబ్లీ వేదికమీదనుంచి వ్యక్తం చేసినటువంటివి కొన్ని important items పైన decisions కొద్ది రోజులలో తీసుకోవాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Administrative Reforms Commission యిట్లాంటిది ఒకటి పెట్టాలని, హిందీ పదము ఏదో పెట్టారు. అది అర్థం కావడం లేదు. వారుకూడ ఆ పేరు బాగాలేదు అన్నారు. అట్లాంటిది ఏదైనా పెట్టాలని ఆలోచన ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— Administrative Reforms Committee, Government of India వారు ఈ సందర్భంలో Lokpal అనే institution, Lokayukta అనే institution పెట్టాలి అన్నారు. లోకపాల్, Ministers and Secretaries to Government పైన చూడాలని status of the Chief Justice of India ఉండాలని. అది ఒకటి. లోకయుక్త కడమ Government servants కు పెట్టాలని మన ప్రభుత్వము అభిప్రాయపడ్డది ఏమంటే —ఎప్పుడూ political figures, public figures గా ఉండే Ministers ను Secretaries to Government ను tag on చేయకూడదు. Permanent service వేరు. ఇట్లా తాత్కాలికంగా ఉండే మంత్రులు వేరు. మంత్రులపైన ఉండే complaints enquire చేసే institution ఒక level లో ఉండాలి. దానికి కూడ చాల difficulties ఉన్నాయి. Public services కు వేరే ఉండాలి. కాని దీనివల్ల machinery ఎట్లా ఉండాలి. ఇప్పుడు ఉండేటటువంటి Vigilance Commission కు, అన్నిటికికూడ తెలియపరిచినాము. అది వారు ఆలోచిస్తున్నారు.

CHARGE-SHEETING OF STUDENTS IN SRIKAKULAM DISTRICT

4—

*54-(T) Q.— Sarvasri S. Jagannadham (Narasannapeta) and Dh. Narasimham (Udayagiri):— Will hon. the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that students in Srikakulam District have been charge-sheeted for various offences said to have been committed by them in connection with the agigation for the location of steel plant at Vishakapatnam ;

(b) Whether any representations have been received by the Government to withdraw those cases ; and

(c) If so, Whether the cases have been withdrawn?

Sri K. Brahmananda Reddy:— (a) Yes.

In all 39 Students of Srikakulam District are facing trial.

(b) Yes.

(c) The matter is under consideration of the Government.

శ్రీ కె. గోవిందరావు:—ఇప్పుడు students పై పెట్టబడిన charge sheets అన్నీ withdraw చేశారని చెపుతున్నారు. Steel plant agitation సందర్భంలో పెట్టబడిన మిగలా కేసులన్నీ withdraw చేశారని మేము భావించుకోవచ్చునా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—లేదు. చాల కేసులు ఉన్నాయి. ఇదివరకే చెప్పాను. 197, 198 withdraw చేసినాము. ఇప్పుడు students పై ఉన్నటు వంటివి, యింకా అక్కడక్కడ ఉన్నటువంటివి కూడ withdraw చేసినాము. ఏవో few cases steel plant agitation సందర్భంగా ఉన్నప్పటికినీ—a few cases were not withdrawn, Sir, because of the nature of the cases. In some cases though they took advantage of the steel plant agitation they are not connected with the steel plant agitation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Steel Plant agitation కానిపోవడము అనే ప్రశ్నలేదు. జరిగింది కూడ Steel Plant సందర్భంలోనే జరిగింది. శిలేరు వగైరాలు కొన్ని ఉన్నాయి. వాటిని యింకో కేసులో ఇరికించాలని పోలీసు చేసినది. చేసినది ఏమో దానికోసం. వారు కూడ అదే అంటున్నారు. ఆ advantage పోలీసువారు తీసుకొన్నారు. పోలీసు advantage తీసుకోవడం న్యాయం కాదు. గవర్నమెంటు consider చేసి ఆ కేసులన్నీ withdraw చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Cabinet లోనే ఒకటి రెండు సార్లు consider చేసినాము. మొట్టమొదట చాలా కేసులు withdraw చేసినాము. తరువాత కొంత damage జరిగినప్పటికినీ sympathetic view తీసుకొని students వగైరా విషయంలో అది చేయడం జరిగింది. అన్నిటినికూడ దీనిలోకలిపి ఏదో చేయాలంటే సంబంధం లేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం):—గత శాసనసభ సమావేశంలో విశాఖ ఉక్కు కర్మాగార ఆందోళన సందర్భంలో statewide గా ఉన్న కేసులగురించి

ప్రతిపక్ష పభ్యులందరు కలిసి ఒక మహాజరు ముఖ్యమంత్రిగారికి యివ్వడం జరిగింది. దానిపైన చర్య తీసుకొన్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మేము తీసుకొన్న చర్యకు అదే కారణము.

శ్రీ ప్రగడ కోటయ్య:—ప్రజా ఆందోళన కార్యక్రమము ఆధారం చేసుకొని దుండగులు లూటింగ్ యిలాంటి కార్యక్రమాలన్నీ చేస్తూంటే దాక్షిణ్య దృష్టితో ఈ విధంగా దుండగులనంతా వదలిపెట్టడం ప్రభుత్వ విధానమా?

Sri T. Nagi Reddy:—Let me finish and he can have his say. ఇష్టం వచ్చినప్పుడల్లా ఒక బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని 'దుండగులు' అని పేరు పెట్టి పిలవడానికి ప్రగడ కోటయ్యలాంటి వారికి అది చేతనవునేమో? కాని జాగ్రత్తగా మాటలు వాడడం వారు నేర్చుకోవడం చాలా మంచిది. ఇలాంటి మాటే బ్రిటిష్ ప్రభుత్వం మీ మీద ఒకనాడు వాయించింది. ఇవన్నీ మరచిపోయి ఈ దుర్మార్గపు మాటలు యిక్కడ వాడడానికి కనీసం he must feel ashamed of what he is saying, Sir.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దుండగులు అని ఎవరిని అన్నారు? అది అర్థం చేసుకోకుండా........

శ్రీ టి. నాగిరెడ్డి:—పాల్గొన్నవారిని. కేసు పెట్టిన వారిని.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఆయన ఆమాట చెప్పలేదు. ఇటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని, అవకాశం తీసుకొని కొంతమంది దుండగీళ్ళు లూటీలు వగైరా చేస్తే వాళ్ళ సంగతి ఏమిటి అని అడిగారు తప్ప పాల్గొన్నవాళ్ళంతా దుండగీలు అని ఎవరు అన్నారు.

Sri Pragada Kotaiah:— I have properly put the question. Let the hon. Minister Kindly look into that. He will be able to understand. He must know Telugu. I have definctely stated, I will repeat my question.

Sri T. Nagi Reddy:— I do not want any repetition. I have got enough ears. I have got enough knowledge of Telugu and I am experienced enough to understand what one is speaking on the otherside. Let me be very clear that the time of the question, the manner in which the question has been asked, even indication to say that the people who participated in the movement have been some of the 'Dundageeds'. Let me be very clear that Pragada Kotaiah and his tribe can go on talking such nonsense and yet the Country will go on.

Mr. Speaker:— Please sit down.

Sri Pragada Kotaiah:— Mr. Nagi Reddy will have to withdraw all those things.

Mr. Speaker:— Will you please sit down Mr. Kotaiah?

[The official Reporter was called by hon. Speaker and after reading out the relevent portion.]

Mr. Speaker:—This is the question put by Mr. Pragada Kotiah. Is it correct?

Sri K. Brahmananda Reddy:— You may verify from the tape-recorder.

శ్రీ టి. నాగిరెడ్డి:—అసలు క్వశ్చను ఎక్కడ వచ్చిందంటే – కొంతమందిని వదలిపెట్టాము. ఇంకా కొంతమందిని వదలి పెట్టలేదు. ముఖ్యమంత్రిగారు ఏదో సమాధానం యిచ్చారు. మేము వారినికూడ వదిలిపెట్టితే వచ్చిన నష్టం ఏమివుంది, అయిపోయిందేదో అయిపోయింది అనుకున్నాము. సరిగ్గా ఆ సందర్భంలో - ఒక బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం ఒకటి జరిగినతరువాత—ఆంధ్రదేశాన్ని కలవరపరచిన ఉద్యమంలో తప్పులు ఒప్పులు నాలుగు వుంటే వుండివుంటాయి. ప్రపంచంలో తప్పొప్పులు లేని మహా ఉద్యమాలు లేవు. Even the French Revolution was called a mob rule by certain people. అలాంటి సందర్భాన్ని పురస్కరించుకొని వారు వేసినప్రశ్న ఒక మహా ఉద్యమాన్ని కించపరచినదిగా తయారవుతుందికాని మరొకటి కాదు. ఎక్కడో, ఒకటి రెండు ఇన్‌స్టెన్సెస్ జరిగివుండవచ్చు, జరగలేదని నా అభిప్రాయం యిప్పటికీ. నా అభిప్రాయం తప్పో, ఒప్పో అది వేరు సంగతి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక ప్రశ్నకువున్న అర్థాన్ని నాకు ఇంత ఎక్స్‌పీరియన్స్ వుండి నేను అర్థం చేసుకున్నానో ఏమో నాకు తెలియదు కాని అంతకంటె విద్రోహకరమైన, అవమానకరమైన ప్రశ్న యింకొకటి లేదని ఇప్పటికీ నేను అభిప్రాయపడుతున్నాను. ఆ అభిప్రాయాన్ని వారు అంగీకరిస్తారో లేదో తెలియదు. కాని, మేము మాత్రం యీ వైపునుంచి తప్పనిసరిగా ప్రొటెస్ట్ చేయవలసిన బాధ్యత వుంది. We are bound to do it morally, because it is entirely not correct and this incorrect statement on the whole movement should not go without a protest.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—వారు ఎందుకు ఆవిధంగా ప్రెజ్యూమ్‌చేసి చెప్పారో లేకపోతే ఒకరిపైన అభాండం వేస్తే మంచిదని చెప్పారో నాకు తెలియదు కాని — ఇప్పుడు యీ కేసులు వున్నాయి. ప్రభుత్వంకూడ విచారణ ఏమని చేస్తుంది? స్టీల్ ప్లాంట్ సందర్భంగా పీపుల్‌లో వచ్చిన జెన్యూయిన్ ఫీలింగుతో న్యాయమో, అన్యాయమో ఒక ఎమోషను వచ్చి స్టీల్‌ప్లాంట్ కాజ్‌ను బలపరుస్తున్నామనే అభిప్రాయంతో చేసేవారు వేరు. ఇది వచ్చింది కాబట్టి దీనిని అవకాశంగా తీసుకొని వారి ఇల్లు లూటీ చేస్తాము అనేవారు వేరు. ఎవరైనా గైడెడ్‌గాని, మిస్‌గైడెడ్‌గా హృదయపూర్వకంగా స్టీల్ ప్లాంటు కావాలని, ఇటువంటి కార్యక్రమంవల్ల ఆ ఉద్యమానికి దోహదం చేస్తున్నాము అనుకునేవారు వేరు. తమరు చెప్పినట్లు-స్టూడెంట్సు వున్నారు. మిస్‌గైడ్ కావచ్చు, వారికి ఎమోషను వచ్చివుండవచ్చు-చేసివుంటారు, వారు వేరు. అంతేగాని, ఇదేదో గందరగోళం జరుగుతోంది అని దానిని పురస్కరించుకొని చేసేవికొన్ని వున్నాయి. అటువంటివారిని దుండగలు అనకుండా ఏమంటారు? రాజకీయ జీవిత చరిత్ర గలిగిన ప్రగడ కోటయ్యగారు సులభంగా ఆ మాదిరిగా అంటే ఏమి న్యాయం? ఇంకొకమాట కూడ వుంది. "ప్రగడ కోటయ్య అండ్ హిజ్ ట్రయిబ్" అన్నారు. "ప్రగడ కోటయ్యను ట్రయిబ్ అనడం" ఏమిటి—బాగాలేదు That must be deleted, Sir. That must be struck off.

Sri T. Nagi Reddy:—'And his like-minded people'; 'And his tribe' has got an excellent meaning of its own.

Sri K. Brahmananda Reddy:—I think it is better if Mr. Nagi Reddy withdraws the word which offends anybody. What is 'Pragada Kotiah and his tribe? What is the insinuation?

Sri T. Nagi Reddy:—It is a smaller insinuation than 'Dundageedulu'. Let him (Mr. Pragada Kotiah) withdraw the whole insinuation and I will withdraw 'Pragada Kotiah and his tribe'. Otherwise, 'No'

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మళ్లా వారు ఇంకొకమాట అంటారు అనుకోండి.

Sri T. Nagi Reddy:—Exactly; he set the boll rolling; let him take it back and I withdraw.

Sri Pragada Kotiah;—He will have to withdraw.

Sri T. Nagi Reddy:—No.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —వారు ప్రవోక్ చేస్తారు. అటువంటివి ఎందుకు? అటువంటివి మన అసెంబ్లీలో ఎప్పుడూ జరగలేదు. పొరపాటున ఏదో అనివుంటారు. విత్‌డ్రాచేస్తే క్వశ్చను లేకుండా పోతుంది. ఒక్కొక్కప్పుడు ఎమోషనులో నేను అనవచ్చు, అవతలివారు అనవచ్చు, అయినా కామన్ మోమెంట్సులో ఇది కొంచెం బాగాలేదని విత్‌డ్రాన్ అంటే కార్యక్రమానికి సరిపోతుంది.

Sri T. Nagi Reddy:—In what way is it unparliamentary?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —అన్‌పార్లమెంటరీ క్వశ్చను వేరు.

Sri T. Nagi Reddy:—It is a reaction to a person's wording.

Sri K. Brahmananda Reddy:—It is not good. I appeal to the Speaker to do what he thinks best.

Sri T. Nagi Reddy:—I would like to explain to the Speaker.

Sri Pragada Kotiah:—I am seriously protesting. (At this stage, Sri C.V.K. Rao was seen rising to speak.)

Mr. Speaker:—I am not allowing any discussion on this.

శ్రీ సి.వి.కె.రావు:—ఈ స్టీల్ ప్లాంట్ యాజిటేషనులో దౌర్జన్యం చేశారని, పోస్టాఫీసులు తగలబెట్టించానని నన్ను కూడ డిటెయిన్ చేసిన విషయం వుంది. దాని మీద హెబియస్ కార్పస్ పిటిషను వేసి బయటకు వచ్చినతరువాత ఆ కలెక్టరుగారే పోలీసులు తప్పుడు రిపోర్టు చేశారు, ఆ పరిస్థితులలో చేయవలసివచ్చింది అని....

Mr. Speaker:—Now the question is whether Mr. Kotiah has said anything which is offensive or which is warranted or which is objectionable.

శ్రీ సి.వి.కె. రావు:—చాలా తప్పుడు రిపోర్టులు చేసి, దుష్ప్రచారం చేసి, ఏమీ చేయనివారిని దుండగులక్రింద, దౌర్జన్యవాదుల క్రింద, యిళ్లు తగలబెట్టించిన వారి క్రింద చిత్రించడం మన అనుభవములో వున్నాయి. అందుచేత—విద్యార్థులను విడుదల చేస్తాము అన్నారు. బాగానేవుంది. శీలేరు సందర్భంలో—వారు, మేము జైలులో వున్నాము, వారి సంగతి నేను విచారించాను. చాల తప్పుడు రిపోర్టులతో వారిని జైలులో పెట్టారు. ముఖ్యమంత్రిగారిని నేను కోరేదేమంటే—

Mr. Speaker:—Will the hon. Member please hear me. We are at the point whether Mr. Kotiah has said anything objectionable and whether the observations made by Mr. Nagi Reddy are warranted or objectionable. Why go into other matters?

Sri C.V.K. Rao: –It is a bye-product of the question.

Mr. Speaker:--Let us concern to the product itself now before going to by product. Please resume your seat (The Member was still on his legs) Please resume your seat.

Sri T. Nagi Reddy: –That is all right.

శ్రీ కె. గోవిందరావు:—దీనికి సంబంధించినంతవరకు ప్రగడకోటయ్యగారు వేసిన ప్రశ్న యొక్క అర్థం ఏ విధంగా కనుపిస్తోందంటే —ముఖ్యమంత్రిగారు మేము కొందరిని విడుదల చేయబోతున్నాము. విత్‌డ్రా చేస్తున్నాము అని చెప్పినతరువాత వారడిగిన ప్రశ్నలోవున్న అర్థం ఏమంటే –వీరంతా దుండగులు అనే విధంగా వారివాక్యం స్ఫురిస్తోంది. అది కాదని వారు విత్‌డ్రా చేసుకుంటే మిగతావారు విత్‌డ్రా చేసుకోడానికి బాగుంటుంది.

Mr. Speaker:— If I have heard the Member correctly, what he said was this: 'If some lawless people have taken advantage of the steel plant agitation and committed some offences, is the Government going to consider withdrawing those cases aginst them?' I am only giving the English translation of it.

"స్టీల్‌ప్లాంటు యాజిటేషను సందర్భంలో కొంతమంది దుండగీళ్లు అవకాశం తీసుకొని నేరాలు చేసివుంటే, వారిపైన కూడ కేసులు ఉపసంహరించుకుంటారా ?"

This is exactly what he has said.

Sri T. Nagi Reddy:— I agree.

Mr. Speaker:— What is the objectionable statement which Mr. Kotiah has made?

Sri T. Nagi Reddy:— The point here is clear; an agitation has taken place and it has reverberated throughout the country.

Mr. Speaker:-- All that is agreed; 'Lawless elements have taken undue Advantage".

Sri T. Nagi Reddy:— In political history, every movement is questioned only in this partial manner, demeaning a huge movement putting a small spoke like this and creating an atmosphere, psychological and political, to demean the whole movement. That is exactly the purpose of Mr. Pragada Kotiah and that is the purpose which I wanted to demolish. If Mr. Pragada Kotaiah does not feel sorry for what he has done, I do not feel sorry for what I have said.

Mr. Speaker:— There are some people who take advantage and go about looting, etc.

Sri T. Nagi Reddy:— The same thing was said by the British Government on every movement. Are we prepared to accept it? A minor question should not be brought down into a major question.

శ్రీ ప్రగడకోటయ్య :—అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న రికార్డులో వుంటుంది. చదవి వినవచ్చు. తమరు చెప్పినదే నేను చెప్పాను తప్ప అంతకంటే ఒక్కమాట కూడ చెప్పలేదు. అందులో అసందర్భమైనది కాని, అక్రమమైన విషయం గాని లేక ఎవరినో చాటుగానో, మాటుగానో, పరోక్షంగానో, ప్రత్యక్షంగానో అనాలనే భావం

కూడ ఏమీ లేదు. అనేక సందర్భాలలో ఇటువంటి ఉద్యమమును ఆధారంగా చేసుకొని లేదా అవకాశంగా తీసుకొని కొంతమంది దుండగులు తప్పులు చేయడం సంభవిస్తూ వుంటుంది. అటువంటి సందర్భాలలో ప్రభుత్వం దయాదాక్షిణ్యాలు చూపించడం న్యాయం కాదనే భావం దృష్టిలో పెట్టుకొని నేను చెప్పాను. కాని, నాగిరెడ్డిగారు దానిని చాలా అపార్థం చేసుకొని అనవసరమైన ప్రసంగం చేశారు. వారు అపోజిషనులో వున్న కారణంగా I seriously protest it Sir. వారు మాట్లాడిన మాటలన్నీ విత్‌డ్రా చేయాలి.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ మాటలనే. ఇదేరీతిగానే బ్రిటిష్ ప్రభుత్వము గాని, ఏ ప్రభుత్వం గాని ప్రతి ఉద్యమాన్ని కించపరచిన సంగతి వారి చరిత్రలో........

శ్రీ ప్రగడ కోటయ్య :—అవన్నీ పొలిటికల్ థీరీస్. మనం ఇక్కడ ప్రాక్టికల్ థింగ్స్ మాట్లాడుతున్నాము. పొలిటికల్ ఉపన్యాసాలు మేమూ చేస్తాము.

శ్రీ టి. నాగిరెడ్డి :—చరిత్రహీనులకు చరిత్ర సంగతి తెలియదు.

Mr. Speaker :—Don't lose your temper and go on saying all sorts of offensive things. Please sit down, Mr. Pragada Kotaiah. Will you please sit down, Mr. Nagi Reddy ?

Personally I feel that your observations were unwarranted or unjustified. It will be more graceful if you withdraw those observations. Otherwise, I will get it examined and see that that the objectionable observations are expunged from the record. Now, we go to the next question.

Sri T.Nagi Reddi :—My observations, so far as I can see, are morally and politically extremely correct and there is no question of my withdrawing so long as Mr. Pragada Kotiah does not do it. I would not mind if you take a different decision. I would be only sorry for it.

శ్రీ పి. సుబ్బయ్య:— ఒక పెద్ద ఉద్యమంలో lawlessness, lawful activities అని ఉద్దేశించడం మహాకష్టం. 1942 లోకూడా తీగెలు తెగగొట్టినవారున్నారు. ఎవరు తెగగొట్టారని చెప్పగలము? Lawful, lawless elements అని ఎట్లా bifurcate చేయగలరు? అదేవిధంగా ఈ మహాఉద్యమంలో జరిగినవాటిలో ఏది lawful, ఏది lawless అని bifurcate చేయగలము. If lawless అనేమాటలో అర్థం అదే— ఆ agitations ను కించపరచడమే అవుతుంది. వారు చెప్పినదానిలో రెండవ meaning రాదు. Expunge చేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. It is only unparliamentary language that can be expunged.

Mr. Speaker:— If members go about making all sorts of unwarranted and irrelevart remarks, offensive and objectionable obse vations, certainly I will see that they are expunged.

Sri P. Subbayya :—There is nothing unparliamentary or provocative.

Mr. Speaker :—You want me to read all those observations. You have heard the observations made by Mr. Nagi Reddy

Mr. T. Nagi Reddy :–I can repeat it if any one has not heard it.

Mr. Speaker :—He made offensive remarks against Mr. pragada Kotaiah.

Sri T. Nagi Reddy :—I have used all those words; I don't say I have not used. I have used, properly used and I think it is parliamentary language which I have used. It may have hurt him and that is a different matter. Hurting was my personal business to do. If I do not hurt, where is the question of bringing back the immoral state to morals again.

Mr. Speaker :-Personally I would say, it is not consistent with the dignity and decorum of the House to make those observations. Beyond that, I won't say anything.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఒక ఉద్యమం మీద వారు వేసిన అభాండాలకంటే నేను వినియోగించిన మాట పెద్ద unparliamentary కాదు. Immoral కాదు. నేను ఉపయోగించిన మాట చాలా చిన్నది. వారు బాధపడవలసిన పని లేదు. వారు ఉపయోగించిన మాటకు వారికి హృదయపరివర్తన కలుగకపోతే—Why should I withdraw ?

ఒక గౌరవ సభ్యుడు :—వారు ఉపయోగించినమాటలు పార్లమెంటరీ కాదని ఒప్పుకుంటున్నారా ?

శ్రీ టి. నాగిరెడ్డి :—కాదు. Tribe అనేమాట పార్లమెంటరీ కాదని ఎవరు చెప్పగలుగుతారు ? I want to hurt him, I did it. Why should I withdraw?

Mr. Speaker :- So far as the expunging of words is concerned, Rule 251 of the Assembly Rules says : " If the Speaker is of opinion that a word or words has or have been used in debated which is or aredefamatory or indecent, or unparliamentary or undignified, he may in his discretion, order that such words be expunged from the official report of the proceeding of the Assembly, and all consequential alterations made in such report and make an announcement in the Assembly of the fact of his having made such order."

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ప్రగడకోటయ్యగారు ఉద్యమంమీద అభాండం వేస్తున్నారనేది absolutely incorrect. వారి purpose కొరకు అటువంటి అర్థం తీసుకుంటే నేను help చేయలేము. కాని వారి ఉద్దేశ్యం అదికాదు. మరెవ్వరి ఉద్దేశంకూడా కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఆ విధంగా చెప్పడం అధికారంలో ఉన్నవారికి సాంప్రదాయమే. Every man in power has talked this and nothing else.

Sri K. Brahmananda Reddy:— Every man in power including all parties'

DEATHS DUE TO POISONING IN CHITTALURU VILLAGE, NALGONDA DISTRICT

5—

* 55- (U) Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will hon. the Chief Minister de pleased to state ;

(a) whether it is that two persons Yoganandam and Mallaya died on the 4th of January 1967 in Chittaluru village, Nalgonda taluk, due to poisoning;

(b) the action taken thereon so far;

(c) when it has been sent for chemical examination;

(d) whether a report of the same has been received; and

(e) the resons for the delay in taking action in the said matter ?

శ్రీ మాలె వేంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, పూజ్యులు సభానాయకులు బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశ పెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా వాస్తవ్యులు, అందులో ముఖ్యంగా గిరిజన సంక్షేమంలో తమయొక్క యావదాస్తిని, యావత్కాలాన్ని వినియోగించి సేవచేసినటువంటి దేశ భక్తులు అయిన కోదండ రామయ్యగారిని గురించి నేను కూడా చెప్పడానికి కుతూహల పడుతున్నాను. వారు శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా చేసినటువంటి సేవ అమోఘమైనటువంటిది, అసాధారణమైనటువంటిది. వారు 1930 సంవత్సరం, 1940, 1942 సంవత్సరం, మొత్తం అన్ని జాతీయ ఉద్యమాలలోను పాల్గొన్నారు. 1940–41లో రాజమండ్రి జైలులో వారియొక్క స్నేహభావాన్ని సంపాదించుకోవడం నా భాగ్యము. అందుచేత వారిని గురించి, పశ్చిమ గోదావరి జిల్లా వాస్తవ్యునిగా, నివాసిగా, సహచరునిగా నేను నాయొక్క హృదయపూర్వకమైన సానుభూతిని వారి కుటుంబానికి తెలియజేస్తూ, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Mrs. M. Godfrey (Nominated Anglo Indian) :—Mr. Speaker, Sir, on behalf of my Community and myself, I ofter my heart-felt condolences to the members of the bereaved family of Sri Kodanda Ramayya.

ఒక గౌ॥ సభ్యుడు :—అధ్యక్షా, ఇప్పుడు, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు మిత్రులందరు పసులూరి కోదండ రామయ్యగారిని గురించి చాలా విపులంగా చెప్పారు. అందులో మా agency ప్రజలకు వారి మరణం వలన తీరని లోటు ఏర్పడినది. వారు చెప్పిన ఆదేశం ప్రకారంగా ముఖ్యమంత్రిగారు తప్పకుండా మా గిరిజనులపై ఆదరాభిమానాలు చూపిస్తారని ఆశిస్తూ కోదండ రామయ్యగారి మరణం గురించి నా సానుభూతిని వారి కుటుంబమునకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—గౌరవ సభ్యులారా, కీర్తిశేషులైన శ్రీ పుసులూరు కోదండ రామయ్య గురించి, ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, ఇతర సభ్యులు వ్యక్త పరచినటువంటి అభిప్రాయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారు సుప్రసిద్ధమైనటువంటి దేశభక్తులు. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు వారు చాలా నిరాడంబర జీవి..తన సర్వస్వాన్ని, తమ జీవితం యావత్తుకూడా దేశం కోసం ప్రజాసేవకోసం అంకితం చేసినారు అంటే అది అతిశయోక్తి కాదని నేను భావిస్తున్నాను. మన దేశంలో జరిగినటువంటి స్వాతంత్ర్య పోరాటంలో అన్ని ఉద్యమాలలోకూడా కోదండ రామయ్యగారు పాల్గొని దేశం కోసం త్యాగము చేసిన మన నీయులలో వారు ఒకరు. ముఖ్యంగా వెనుకబడినటువంటి జాతులకు ప్రత్యేకంగా గిరిజనులకు ఆయన చేసినటువంటి సేవ అమోఘమైనటువంటిది. ఒక మాటలో చెప్పాలంటే కోదండ రామయ్య కర్మయోగి అని నేను భావిస్తున్నాను. వారి సర్వస్వాన్ని, జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారు. ఆయన జన్మసార్థకం చేసుకొన్నాడు అని నేను భావిస్తున్నాను. వారి మరణంవలన, మన రాష్ట్రానికే గాక దేశం మొత్తానికి కూడా తీరని నష్టం కలిగిందని నేను భావిస్తూ, భగవానుడు వారి ఆత్మకు శాంతి నొసంగుగాక యని ప్రార్థిస్తూ, వారి

గౌరవార్థం గౌరవ సభ్యులు ఒక నిమిషము సేపు మౌనం వహించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pusuluri Kodanda Ramaiah, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted, Nem Con, all the members standing in silence for one minute.

re : DEMISE OF SRI J. T. FERNANDEZ FORMER MEMBER OF THE LEGISLATIVE ASSEMBLY

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri J. T. Fernandez, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Mr Speaker ;—Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, ఫర్నాండస్ తమకు తెలుసు he was a nominated member of this House right from 1957 to 1967 తరువాత వారు Anglo Indian Associationకు అధ్యక్షులుగా ఉంటినారండి. వారు చనిపోయే కాలానికి వారికి సుమారు 68.69సం॥లు వయస్సు ఉంటుంది. వారు military లో కొన్నాళ్ళు service చేశారు. Indian Defence Force లో first world war అప్పుడు, తరువాత Auxilliary force లో 18 సంవత్సరాలు పనిచేశారు. తరువాత warrant officer గా ఉండినారు. అధ్యక్షా, నిజాము గవర్నమెంటులో, నిజాము రైల్వేలో, A. G. office లో Information Departmentలో Public Information Officer గా పనిచేశారు. తరువాత journalist గాకూడా Hyderabad Bulletin లోను 1920లో, తరువాత Associated Press of India లో corrsondent గా Associate అయినటువంటివారు మన శాసనసభకు nominate అయినతరువాత అనేక సార్లు వారు independent గానే వ్యవహరించారు. కాంగ్రెసును సమర్థించారు, కాంగ్రెసునువ్యతిరేకించారు, neutral గా ఉండినారు. కాబట్టి ఒక independent attitude తో వారు కాలయాపన ఇక్కడ చేసినారు అని మనవిచేస్తున్నాను. వారి కుటుంబానికి సానుభూతిని అందజేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. 1957 నుంచి వారితో పరిచయము కలిగింది. వారు ఒకచక్కని మంచి స్నేహితులు అని మనము గట్టిగా చెప్పుకోవడంలో సందేహం లేదు. వారు ఎవరితోనైనా అతి న్యాయంగా, స్నేహంగా, మాట్లాడేటటువంటివారు నిర్మొహమాటంగా, మాట్లాడేటటువంటివారు. అటువంటివారితో పరిచయము కలగడం చాలా సంతోషకరమైనటువంటిది. అట్లాంటివారు మనవద్దనుంచి తొలగిపోవడం మనకు చాలా తీరని లోటు అనిమాత్రం మనవిచేస్తున్నాను. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాశ్వతమైన శాంతిని కలుగజేయాలని ప్రార్థిస్తూ, ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— శ్రీ ఫర్మాండస్ గారిని గత 5 ఏళ్లుగా నేను ఇక్కడ చూస్తూనే ఉన్నాను. కాని మిగతా జీవిత విషయాలన్నీ మాకు తెలియకపోయినా, మొత్తంపైన ఈ గత 5 ఏళ్ళలో, వారు సహృదయులు, మంచివారు అనే అభిప్రాయాన్ని మాకు కలిగించారు. వారు చాలా ఉత్సాహవంతంగా ఇక్కడకువచ్చి శాసన సభలో పాల్గొనడం మాకు తెలుసు అటువంటివారు చనిపోయినందుకు, ఈ తీర్మానాన్ని నేను సంపూర్ణంగా సమర్థిస్తూ వారి కుటుంబానికి వారి సానుభూతిని మా పార్టీ తరఫున, మా తరఫున అందజేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— అధ్యక్షా, ఒక minority group కు అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించి దాదాపు అన్ని పక్షాలవారి మన్ననలను పొందినటువంటి ఫర్నాండెస్ గారి మరణానికి సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబానికి మా సానుభూతిని తెలుపుతున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ తీర్మానంతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా. గత పది సంవత్సరాలు అసెంబ్లీలో నేను వారి ప్రక్కనే కూర్చొన్నాను. వారు journlist గా ఉండేవారు. Constitution లో ఏర్పడినటువంటి Anglo Indian Associations కు ప్రాతినిధ్యం అనేటటువంటిది యింతకుముందు ఆంధ్రలోను, మద్రాసులోకూడా ఉన్నట్లు నాకు జ్ఞాపకంలేదు అందువల్ల వారు Anglo-Indians తరఫున రావడం వారి education విషయంలోను, ఇతర విషయాలలోను వారు చాలా శ్రద్ధ తీసుకొని, వాళ్ళకు schools లోను, colleges లోను fecilities గురించి, scholarships గురించి ఎంతో కృషి చేయడం, శాసనసభలో వాటిని ప్రతిధ్వనింపజేయడానికి వారు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండినారు. అటువంటివారు పోవడం చాలా విషాదకరమైన విషయం. సభా నాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంతోటి నేను ఏకీభవిస్తున్నాను.

Mrs. M. Godfrey :— Mr. Speaker, Sir, the Chief Minister has alredy spoken in brief about the antecedents of Mr. J.T. Fernandez. Well, I would like to say that despite the fact that he was struck by a severe heart attack when he joined the Assembly in 1957, Mr. Fernandez had for several years an outstanding record of attendance. Until recently when his health failed him, he made himself a successful member and raised numerous questions not only relating to the Anglo-Indian community but also referred to the problems of the State. He had also a strong voice as an independent member and did not hesitate to support the Congress Party whenever he felt that he was justified in doing so. Among other things, he fought unceasingly for the Anglo-Indian community and for the representation of indigent sections. Outside the Assembly he utilised his contacts and influence in promoting the cause of several individual and collective petitioners. It was through his efforts that the Frank Anthony Commercial Institute came into existance with the support of the Nizam's Trust, and he was the Chairman of the Institute until his death.

I would lik to say that the death of Mr. J. T. Feranandez is a loss that is being felt by every Anglo-Indian all over the country because he was so well known and loved. Mr. Fernandez was the guide and friend of every Anglo-Indian in Andhra Pradesh. I would

like to place on record the deep sense of sorrow that the members of the Anglo-Indian Community in Andhra Pradesh feel at the demise of Mr. J. T. Fernandez and convey their deep sense of sorrow and sympathy to his bereaved wife, son and daughter. I feel that I cannot say more — time would not permit — altuongh I can speak so much on the achievements of Mr. J. T. Fernandez. He had not only been kind to every person but embraced with love and affection everyone who went to him for assistance and guidance. I hope his family would take the loss in the right sprit and continue the good work that Mr. Fernandez had started.

శ్రీ బి. పాపిరెడ్డి:— అధ్యక్షా, శ్రీ ఫెర్నాండెస్‌గారి మరణ సందర్భంలో సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానంతో మాP.D.P.పార్టీతరఫునకూడా ఏకగ్రీవంగా ఆమోదాన్ని తెలియజేస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, శ్రీ ఫెర్నాండెస్‌గారు ఈ అసెంబ్లీలో నామినేటెడ్ మెంబరుగా ఉండినారు వారికి యిందులో సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తూ నేను నా పార్టీనుంచి వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా జనసంఘం తరఫున బలపరుస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—గౌరవ సభ్యులారా ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షసభ్యులు, శ్రీ. జే. ఫెర్నాండెస్ గారిని గురించి చెప్పిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారు నాకు పది సంవత్సరములుగా తెలుసు. 5 సంవత్సరములు నేను, వారు ఒకటే వరుసలో కూర్చొనేవారముగాని వారు reticent type of man– అని నా అభిప్రాయం. నేను వారితో మాట్లాడితేతప్ప వారు మాట్లాడేవారుకారు. మితభాషి ; fine gentleman ; ఆయన తన ధర్మం తెలుసుకొని డ్యూటీ చేస్తూ కాలం గడిపారు; మంచివారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి నొసంగుగాక యని ప్రార్థిస్తూ ఒక నిమిషం అందరూ లేచి నిలుచోవాలని కోరుతున్నాను.

(Pause)

Mr. Speaker:— The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri J. T. Fernandez, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the members standing in silence for one minute.

POINT OF INFORMATION

re: Fifth STEEL PLANT

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :– అధ్యక్షా, Steel Plant ఆసలేలేదని పత్రికలలో వచ్చింది. అది ముఖ్యమంత్రిగారికి తెలుసా ? ముఖ్యమంత్రిగారు వదలుకున్నారా ? ఇది చాలమందికి agitate చేస్తోంది. ఆ స్టేటుమెంటులో Steel plant లేదన్నారు ; లేదనడానికి కారణం ఏమిటి ?

Mr. Speaker:— Some members have sent questions and they are coming up.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— నేనుకూడ Call attention notice పంపాను. అయినా ముఖ్యమంత్రిగారికి కొంత తెలిసి ఉంటుంది. నిన్ననే మాట్లాడి వచ్చినట్లున్నారు.

Mr. Speaker:— When the question is answered we shall consider the issue.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇప్పుడేదైనా చెబితే రేపు question ఏమి అడగాలో తెలుస్తుంది.

Mr. Speaker:— Has the hon. Chief Minister anything to say at this stage.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇప్పుడుగాని రేపుగాని నేను చెప్పేది. ఏమీలేదు. సేఠీగారు చెప్పారన్నది ఒకచోట అదిమళ్లా క్వశ్చనువేస్తే: "నేను అట్లా చెప్పలేదు. నేను చెప్పిన సమాధానాలపైన ప్రెస్‌వారు అట్లా అభిప్రాయపడ్డారు" అని ఏదో చెప్పారు ఆయన.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మొన్న ఇక్కడకు స్టీల్ మినిస్టరుగారు వచ్చారు, మాట్లాడారు. ఆ సమాచారం ఏమైనా అందించగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అసెంబ్లీకి చెప్పే సమాచారం లేదు.

శ్రీ జి. లచ్చన్న:—ఇటీవల ముఖ్యమంత్రిగారు విశాఖపట్టణం జిల్లాలో తాటిపూడి రిజర్వాయిర్ స్కీము ప్రారంభిస్తూ—5th Steel Plant విశాఖపట్టణం ఖాయమే—అయితే టైము తీసుకోవచ్చును గాని 5th Steel Plant విశాఖపట్టణంలో రావడంలో ఎలాంటి సందేహం ఉండదు—అని చెప్పినట్లు పత్రికలలో చదివినాము. అది ఎంత వరకు నిజం? ఆధారాలు ఉంటే తెలవిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అప్పుడు మీరు లేరే అక్కడ; ఏమైనా నా వరకు, మీ వరకు, మన ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంతవరకు 5th Steel Plant వచ్చినప్పుడు అది విశాఖపట్టణంలో వచ్చితీరుతుందని మా అభిప్రాయం.

BUSINESS OF THE HOUSE

శ్రీ పి. గున్నయ్య:—నాప్రశ్న ఏమంటే చేనేత కార్మికుల సహకార సంఘాల రిబేటు—50,60, లక్షలకు సంబంధించినది—అది వారికి సకాలములో అందలేదని—

మిస్టర్ స్పీకర్:—దయచేసి short notice question గాని, 74 క్రింద notice గాని పంపండి.

ఇప్పుడు గౌ॥ రెవిన్యూమంత్రిగారు land assessment కు సంబంధించి—

శ్రీ టి. నాగిరెడ్డి:—అది యీ 'Papers laid on the Table' అయిన తరువాతనా? ....

శ్రీ జి. లచ్చన్న:—ఈ రోజు ఎజెండా ప్రకారం "Papers laid on the Table" అని ఉన్నది. అది వెనక్కునెట్టి యీ సమస్య తీసుకొంటున్నారా?

Mr. Speaker:—It doesn't make any differcnce :

శ్రీ జి.లచ్చన్న:—Discretion అనే తేది Chairకు ఉన్నది. మేము objection చెప్పడంలేదు. అయితే యీ ఎజెండా వెనక్కునెట్టి అది తీసుకొంటున్నారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మినిస్టర్సు ఎప్పుడైనాసరే, ఏ టైములోనైనా సరే వారు చెప్పదలచుకుంటే స్టేటుమెంటు చేయడానికి అధికారం ఉన్నది. ఆ సంప్రదాయం ఉన్నది. ఇప్పుడు మినిస్టరు గారికి priority యిస్తామంటే వారికికూడ గౌరవంగా ఉంటుందికదా?

శ్రీ సి.వి.కె. రావు:—మన రూల్సు ప్రకారం List of Businees తమరు అందజేశారు. తదుపరి ఏదైనా waive చేసి ప్రత్యేకంగా తీసుకురావాలంటే అట్లా చేసి మినిస్టరుగారు స్టేటుమెంటు చేస్తారని చెప్పలేదుకదా?

Mr. Speaker:— I quite agree. But then if we want to strictly follow that, I do not think any hon. Member can get up any time and say anything he likes. How is he rising now?

Sri C. V. K. Rao:— I am raising a point of order.

Mr. Speaker:— The hon. Member never said that he is raising a point of order. If he wants to follow strictly the order of the agenda, it may be a little difficult. If he has any doubts he may raise them at the end, but not in the middle. . . . .

Sri C. V. K. Rao:— Let us follow the rules strictly.

Mr. Speaker— If we follow the rules strictly, hon. Members also may not get a chance. So, I do not think he will have any serious objection to the Revenue Minister making the statement.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మేము మాట్లాడటం కూడ ప్రొసీజర్‌లో భాగమే.

ఒక గౌ. సభ్యుడు:—నేను ఐదవ తేదీ ఒక ప్రివిలేజ్ మోషన్ పంపించాను. అది ఎపుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్:—ఎల్లుండి–19వ తేది అది టేకప్ చేస్తాము.

STATEMENT BY THE M'NISTER FOR REVENUE

re: LAND REVENUE SYSTEM

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, భూమిశిస్తు విధానం గురించి ఒక ప్రకటన చేయ దలచాను.

1962లో చేసిన ఆదనపు భూమి శిస్తు చట్టం రాజ్యాంగంలోని 14వ అనుచ్ఛేదాన్ని ఉల్లంఘిస్తున్నదని సుప్రీం కోర్టువారు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఏర్పడే పరిణామాలను గురించి గత సమావేశంలో శాసన సభ్యులు అనేక పర్యాయాలు వివరాలడిగారు.

సుప్రీం కోర్టువారు 1967 ఫిబ్రవరి 28వ తేదీన తీర్పు ఇచ్చారు. 1967 మార్చి మొదటి వారములో పదవీ స్వీకారం చేసిన ఈ మంత్రివర్గం తీసుకొన్న తొలి చర్యలలో ఒకటి సుప్రీం కోర్టు ఉత్తర్వులను అమలు పరచేపరకు భూమి శిస్తు వసూళ్ళన్నిటిని ఆపివేయవలసిందని కలెక్టర్లకు తక్షణ ఆదేశాలివ్వడం. జమాబందీని నిరవధికంగా వాయిదా వేయాలని కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. తెలంగాణా ప్రాంతంలోని గ్రామాధికార్లకు వసూలైన భూమి శిస్తు ప్రాతిపదికపై వేతనం చెల్లించ బడేది. తీర్పు ఫలితంగా వారికిప్పుడా మొత్తం లభించడంలేదు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు శిస్తు చట్టం క్రింద వసూలుచేసిన సుమారు 25 కోట్ల రూపాయల శిస్తును సర్దుబాటు చేసే సమస్య ఎదురైంది. ఆర్థికంగా మున్నెన్నడూ లేని ఇబ్బందులను మనం ఎదుర్కోవలసి వచ్చింది. భూమి శిస్తుతో పాటు తప్పనిసరి అయిన సెస్సులను కూడా వసూలు చేయకపోవడంతో పంచాయతీరాజ్ సంస్థలకు గ్రాంట్ల రూపంలో ప్రభుత్వం నుంచి రావలసిన నిధులన్నీ అందకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడు తున్నది. ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని మన భవిష్యత్ భూమి శిస్తు విధానాన్ని రూపొందించుకోవలసి వున్నది.

సుప్రీం కోర్టువారు అదనపు భూమి శిస్తు చట్టాన్ని కొట్టివేయడానికి ఈ క్రింది కారణాలను పేర్కొన్నారు : "రైత్వారీ విధానం క్రింద ఆంధ్ర తెలంగాణా ఉభయ ప్రాంతాలలోను భూమి శిస్తు ధనరూపంలో లెక్కకట్టిన ఫలసాయంలో కొంత భాగంగా వుండేది. అది నేల ఉత్పాదకశక్తి ప్రాతిపదికపై దాని వర్గీకరణను బట్టి మారుతూవుంటుంది. 'తరములు' లేక 'భాగణాలు'గా విభజించబడిన నేలల శ్రేష్ఠత, శ్రేణి శిస్తు విధింపుకు ప్రధాన ప్రాతిపదికగా వుండేవి. కాగా యీ చట్టములో మెట్ట లేక మాగాణి భూములకు కనీసపు సమాన రేటు నిర్ణయం జరుగుట వలన ఈ చట్టం చిరకాలంగా వస్తున్న 'తరం' సూత్రాన్ని ఉపేక్షించింది. మాగాణి భూముల విషయంలో ఆయకట్ల ప్రాతిపదికపై వర్గీకరించేందుకు ప్రయత్నం జరిగింది. పై ప్రాతిపదిక సహేతుకమైంది కాదు. నీటి సరఫరా జరిగే కాలంతోగాని, నేలల శ్రేష్ఠతలోగాని, ఉత్పాదకశక్తితోగాని దానికెట్టి సంబంధమూ లేదు. రాష్ట్ర రెవిన్యూ పరిపాలనలో ఇన్నేళ్ళుగా అనుసరిస్తూ వచ్చిన అత్యంత సమంజసమూ, సహేతుకమూ అయిన పద్ధతి స్థానే సబబు లేని పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఈ చట్టం క్రింద శిస్తు నిర్ధారణకొక కార్యవిధానం లేదు. దీనివల్ల నష్టపడే వ్యక్తులు దానిని సరిచేయించు కోవడానికి మార్గం లేదు. పన్నువిధింపు శాసనం పన్ను నిర్ధారణకు ఎట్టి యంత్రాం గాన్ని ఏర్పాటు చేయకపోవడానికి ఇదొక విచిత్రమైన ఉదాహరణ". ఇది సుప్రీమ్ కోర్టువారి అభిప్రాయము.

చారిత్రిక కారణాల వల్ల భూమి శిస్తు రేట్ల విధానం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భిన్న భిన్న ప్రాతిపదికలపై రూపొందించబడింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని సెటిల్మెంటు పద్ధతులలో ఎక్కువ వ్యత్యాసాలున్నప్పటికీ అంతిమ శిస్తు రేట్లు సుప్రీం కోర్టు పేర్కొన్నట్లు నేల ఉత్పాదక శక్తిపైనే ఆధారపడి వుండేవి. రీసెటిల్మెంటు తరుణంలో నేలల పునర్వర్గీకరణ వుంటదన్న విషయం సువిదితమే. ప్రామాణిక ధాన్యపు ధరలలోని వ్యత్యాసాలనుబట్టి, ప్రజల ఆర్థిక పరిస్థితులలో వచ్చిన మార్పులను దృష్టిలో వుంచుకొని శిస్తుల పునర్నిర్ణయము మాత్రమే జరిగేది.

రీసెటిల్మెంట్లు కాల, ధనవ్యయంతో కూడుకొన్నవి. కనుక విధానరీత్యా 1939 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రము, 1952-53 లో హైదరాబాదు రాష్ట్రము వాటిని విడిచి పెట్టాయి. రీసెటిల్మెంట్లు చాలాకాలం క్రిందట జరిగినందున, వివిధ జిల్లాలలో లేక భాగాలలో సెటిల్మెంట్లు లేక రీసెటిల్మెంట్లు వివిధ సమయాల్లో జరిగినందున శిస్తుల పరిమాణంలో తీవ్ర వ్యత్యాసాలుండేవి. ఆంధ్ర ప్రాంతంలోని వివిధ సెటిల్మెంటు ప్రాంతాలలో శిస్తుల పరిమాణం ఒకే రీతిగా వుండేట్లు చేసే నిమిత్తం 1956 ఆంధ్ర భూమి శిస్తు ప్రమాణీకరణ చట్టం చేయబడింది. ఆదే కారణంపై తెలంగాణా ప్రాంతంలో కూడా 1952 హైదరాబాదు భూమి (ప్రత్యేక శిస్తు) చట్టం చేయబడింది. ఈ చట్టాలు ఆంధ్ర ప్రదేశ రాష్ట్రావతరణకు పూర్వం చేయబడినట్టివి.

1956లో, వివిధ వర్గాల భూభాగమందులపై భూమి శిస్తు సమంగా విధించబడలేదన్న విమర్శను పురస్కరించుకొని 1956 ఆంధ్ర భూమి శిస్తు (సర్చార్జి) చట్టం చేయబడింది. ఆంధ్ర ప్రదేశ రాష్ట్రావతరణానంతరం 1957 ఆంధ్ర ప్రదేశ భూమి శిస్తు (సర్చార్జి) చట్టం చేయబడింది. ఈ సర్చార్జి చట్టం ఆంధ్ర ప్రాంతంలోని భూములకూ, మరియు తెలంగాణా ప్రాంతంలోని భూములకూ వర్తిస్తుంది. 1956 ఆంధ్ర భూమి శిస్తు అదనపు మాగాణి పన్ను చట్టం క్రింద 1956 లో ఆంధ్ర ప్రాంతంలోని మాగాణి భూములపై శిస్తు 18¾ శాతం హెచ్చించబడినది. 1957 లో ఆంధ్రప్రదేశ భూమిశిస్తు అదనపు మాగాణి పన్ను చట్టం పేరుతో సవరణ చట్టం ఒకటి చేయబడినది. అది ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే మాగాణి భూములపై శిస్తును 37½ శాతం హెచ్చించింది. వాణిజ్య పంటలపై ప్రత్యేక శిస్తు విధించడం కోసం 1957 లో ఆంధ్రప్రదేశ వాణిజ్య పంటల శిస్తు చట్టం చేయబడింది. ఈ విధంగా 1962 నాటికి ఆరేళ్ళలో అనేక రకాల శిస్తులు విధించబడ్డాయి.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భూమిశిస్తు పరిమాణాలలో గల వ్యత్యాసాలను పరిశీలించే నిమిత్తం 1957 సంవత్సరంలో ప్రభుత్వం శ్రీ కె. ఎన్. అనంతరామన్, ఐ.సి.ఎస్. అధ్యక్షతన భూమి శిస్తు సంస్కరణల సంఘాన్ని నియమించింది. ఉభయ ప్రాంతాలలోను ప్రమాణీకరించిన మెట్టశిస్తు భారంలో నిజానికి వ్యత్యాస మేమీలేదని, మాగాణి శిస్తు పరిమాణం విషయంలో మాత్రం వ్యత్యాసం వున్నదని, ఆంధ్ర ప్రాంతంలోకంటే తెలంగాణా ప్రాంతంలో ఈ శిస్తు భారం అధికంగా వున్నదని ఈ సంఘంవారు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్రాంతీయ వ్యత్యాసాలను దృష్టిలోకి తీసుకొని, ఉభయ ప్రాంతాలలోను శిస్తు ఒకే రీతిగా వుండేట్లు చేసి, ధరలు పెరుగుదల దృష్ట్యా భూమి శిస్తు రేట్లను హెచ్చించి, ప్రణాళికల భారంలో రైతులు తగు వంతు తాము భరించేట్లు చేయుడం కోసం 1962 సంవత్సరంలో అదనపు శిస్తు చట్టం చేయబడింది. పైన తెలిపిన కారణాల దృష్ట్యా ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం కోర్టు కొట్టివేసింది.

కనుక భూమి శిస్తురేట్ల విధానం సంబంధించినంత వరకు మనం 1962 లో అదనపు శిస్తు చట్టం చేయకముందు ఏ స్థితిలో వున్నామో ఇప్పుడుకూడ ఆదే స్థితిలో వున్నాము. రద్దు చేయబడిన చట్టం క్రింద రైతులనుండి వసూలుచేసిన అదనపు భూమి శిస్తును సర్దుబాటుచేసే సమస్య సుప్రీం కోర్టు ఆదేశించిన ప్రకారం భావి భూమి శిస్తు

వ్యవస్థను రూపొందించుకోవడంతో ముడిపడి వున్నది. భూమిశిస్తుకు అనేక ప్రత్యామ్నాయాలను చర్చించి పరిశీలించడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు దృష్ట్యా, భూముల పునర్వర్గీకరణకు ప్రయత్నించడానికి బదులు 'తరములు' లేక 'భాగణ్నాలు' గా ప్రస్తుతమున్న సెటిల్మెంటు వర్గీకరణలో గల అంశాలన్నిటినీ వుంచుకోవడమే ప్రస్తుతానికి మంచిదని ప్రభుత్వం భావించింది. ప్రాంతీయ వ్యత్యాసాలను, సుప్రీంకోర్టు వివరించిన న్యాయసూత్రాలను దృష్టిలోకి తీసుకొని ఉభయ ప్రాంతాలలోను మెట్టశిస్తును ఒకేరీతిగా హెచ్చించడానికి, మాగాణిశిస్తు పరిమాణంలో గల వ్యత్యాసాన్ని తొలగించడంకోసం ఉభయ ప్రాంతాలలోని మాగాణిశిస్తు రేట్లను వివిధ శాతాలలో హెచ్చించడానికి శాసనంచేయ సంకల్పించబడింది. భూమి శిస్తు విధానం సాధ్యమైనంత సులభంగాను, న్యాయంగాను ఉండడంకూడా అవసరం. ఇంతకుముందే చెప్పినట్లు భూములను 'తరములు' గాను 'భాగణ్నాలు' గాను వర్గీకరించిన రైత్వారీ పద్ధతి కూడా కొనసాగించబడుతుంది.

పై సూచనలను దృష్టియందుంచుకొని త్వరలోనే శాసనం ప్రవేశపెటడానికి ప్రభుత్వం తలపెట్టింది. ఈ శాసనంలో స్థూలంగా ఈ క్రింది నిబంధనలు పొందు పరచబడతాయి :

(1) ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో 1962 జూలై 1 వ తేదీకి సద్యః పూర్వం చెల్లించవలగిన ప్రమాణీకృత మెట్టశిస్తును కనీస పరిమితి నిర్ణయించకుండా 75 శాతం హెచ్చించడం. మెట్టశిస్తు పరిమాణం ఉభయ ప్రాంతాలలోను ఇంచుమించు ఒకే మాదిరిగా వుండడంవల్ల ఈ విధంగా చేయబడుతున్నది. అదనపు భూమిశిస్తు చట్టంలో మాదిరిగా మెట్టభూములకు ఎకరానికి 0-50 పైసల కనీస పరిమితి వుండదు కనుక ఎకరానికి 0-12 పైసల చొప్పున ప్రమాణీకృత శిస్తు చెల్లిస్తూ వున్న తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని నిస్సారమైన మెట్టభూములకు దీనివల్ల సహాయం లభిస్తుంది.

(2) ఆంధ్ర ప్రాంతంలో 1962 జూలై 1 వ తేదీకి సద్యః పూర్వం చెల్లించదగిన మాగాణి శిస్తును కనీస, గరిష్ఠ పరిమితులు నిర్ణయించకుండా సుమారు 50 శాతం హెచ్చించడం : ఈ చర్య ఫలితంగా ఆంధ్ర ప్రాంతంలో అనిశ్చిత నీటి వనరులద్వారా సాగుచెయబడుతున్న లేదా నీటిపారుదల వనరుల క్రింద చిట్టచివరన వున్న క్రిందితరం మాగాణి భూములకు ఈ proposal వల్ల తగు సహాయం లభిస్తుంది.

(3) తెలంగాణా ప్రాంతంలో 1962 జూలై 1 వ తేదీకి సద్యః పూర్వం చెల్లించదగిన ప్రమాణీకృత మాగాణి శిస్తును కనీస గరిష్ఠ పరిమితులు నిర్ణయించకుండానే 35 శాతం హెచ్చించడం : మాగాణి శిస్తు పరిమాణం ఆంధ్రలో కంటే తెలంగాణాలో ఎక్కువగా వున్నందువల్ల తెలంగాణాలో శిస్తు హెచ్చింపు 35 శాతానికి మాత్రమే పరిమిత పరచబడుతున్నది. దీనివల్ల తక్కువ రకం భూములకు సహాయం లభిస్తుంది.

(4) ఊటకాలవలు, పర్రెకాలవలద్వారా సాగయ్యే భూములకు లేదా రైతులు తగు కృషి చేసి మామూలుగా అడ్డుకట్లు ద్వారా సాగుచేసే భూములకు శిస్తు రేట్లు అదనపు భూమిశిస్తు చట్టంలోని concessional రేట్ల మాదిరిగానే ఉంచడం.

ఈ చర్యల ఫలితంగా ఉభయ ప్రాంతాలలోను భూమిశిస్తు భారం దాదాపు సమంగా వుంటుంది.

(5) ఇప్పుడు చేయదలచిన శాసనం 1962 జూలై 1వ తేదీనుండే అమలు లోనికి తేబడుతుంది. ఎందువల్లనంటే అదనపు భూమిశిస్తు చట్టంక్రింద రైతులు చెల్లించిన మొత్తాలను ఇప్పుడు శిస్తు హెచ్చించిన పిమ్మట చెల్లించవలసిన పన్నుల క్రింద సర్దుబాటు చేయివలసివుంటుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నందున అలా చేయడం తప్పనిసరి అయింది.

(6) ఇప్పుడు చేయదలచిన శాసనంలో శిస్తు నిర్ధారణ విధానం, పద్ధతి రూపొందించడానికి, డిమాండు నోటీసులు అందజేయడానికి, రైతులు విజ్ఞప్తి చేసుకొనే అవకాశం కల్పించడానికి నిబంధనలు వుంటాయి. అదనపు భూమిశిస్తు చట్టం క్రింద వసూలుచేసిన భూమి సర్దుబాటుచేసే విధానానికి పద్ధతికి కూడా నిబంధనలు చేయబడతాయి.

మన రాష్ట్రంలోని కర్షకులలో అధిక సంఖ్యాకులు స్వల్పకమతాలు గలవారు. వారిలో చాలామంది రూ. 10లు లేదా అంతకులోపు భూమిశిస్తు చెల్లించేవారే. మెట్ట సాగు చాలావరకు అనిశ్చిత ఋతుపవనాలపై ఆధారపడి వున్నది. అందుచేత పేద రైతాంగానికి కొంత సహాయం అందజేయడం అవసరం. కనుక ఈ శాసనం చేసిన పిమ్మట మొత్తం రూ. 10 లు లేదా అంతకు తక్కువ భూమిశిస్తు చెల్లించే మెట్ట భూములు గల పట్టాదారులందరినీ భూమిశిస్తు చెల్లింపునుండి మినహాయించాలని సంకల్పించబడింది. మెట్టభూమితో పాటు మాగాణి భూమికూడా కలిగియుండి మొత్తం పది రూపాయలు లేక అంతకులోపు శిస్తు చెల్లించే పట్టాదారుకు కూడా అతనికున్న మెట్టభూముల శిస్తు విషయంలో ఈ మినహాయింపు వల్ల పేదరైతాంగానికి గణనీయమైన సహాయం లభిస్తుంది.

ఈ సమయంలో ఈ సభవారి దృష్టికి ఒక చరిత్రాత్మకమైన విషయాన్ని తీసుకురావడం అవసరము అని భావిస్తున్నాను.

స్వర్గీయ ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు రూ. 10 లు, అంతకులోపు శిస్తు చెల్లించే పట్టాదారులను శిస్తు చెల్లింపునుండి మినహాయించడం గురించి చేసిన ప్రకటనను ఈ సందర్భంలో మీకు జ్ఞాపకం చేస్తున్నాను. వారి ఆశయానికి కార్య రూపం వచ్చే అవకాశం గౌరవనీయ సభ్యులకు ఈ శాసనసభకు లభించడం హర్ష దాయకమైన విషయం. ఇప్పుడు ఇవ్వదలచిన ఈ మినహాయింపు ఫలితంగా రాష్ట్ర కర్షక జనాభాలో సుమారు 60 శాతంగా వున్న 40 లక్షల మంది చిన్న పట్టాదారులకు సహాయం లభిస్తుంది. ఇది చాల పెద్ద సంఖ్యే. దీని మూలంగా ప్రభుత్వం ఏటా సుమారు రూ. 2.50 కోట్ల ఆదాయం కోల్పోవల్సి వుంటుంది

ఈ ప్రతిపాదనలకు శాసనరూపం కల్పించడంలో సహకరించవలసిందిగా నేను ప్రభుత్వ పక్షాన గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, చిన్న క్లారిఫికేషను కావాలి. ఇప్పుడు మంత్రిగారు ఒక స్టేటుమెంటు చేశారు మా ఆలోచనకు ఆధారంగా మంత్రిగారు నాలుగు విషయాలు మాకు అందచేస్తే బాగుంటుంది, అని ... ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—మీకు అవకాశం వుంటుంది కదా తరువాత, మీరు క్లారిఫికేషను అడవవచ్చు, వారు జవాబు చెప్పవచ్చు. మనం ఇక్కడ 45 రోజులు వుంటున్నాము. బడ్జటు సెషనులో ఎంతో అవకాశం వుంది.

శ్రీ జి. లచ్చన్న:—ఇప్పుడు వారు స్టేటుమెంటు చేశారు. పర్పస్ ఏమంటే ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—క్లారిఫికేషను బడ్జటు ఉపన్యాసములో అడిగితే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న:— నా మనవి ఏమంటే — యీ స్టేటుమెంటు అబ్జక్టు రేప్రొద్దున్న రాబోయే బిల్లు ఏ ప్రాతిపదిక మీద వుంటుందో సభ్యులకు ముందుగా తెలిస్తే మంచిచెడ్డలు—మెరిట్స్, డీమెరిట్స్ ఆలోచించి ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించాలని, ఈ స్టేటుమెంటు వారు మంచి హృదయంతో వ్రాసుకోవచ్చు. మాకు అందులో కొన్ని అనుమానాలు వుంటే, అవి ముందే తెలుసుకుంటే మాకుకూడ ఆ మంచి హృదయం ఏర్పడుతుంది .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—మీరు అడగడం, వారు చెప్పడం —యింకొకరు అడగడం—ఇదంతా డిస్కషనుకు దారితీస్తుంది. సభ్యులకు బడ్జటులో ఎంతో అవకాశం వున్నదికదా. ఇప్పుడు డిస్కషనులోకి పోకుండా అజెండాలోని నెక్స్టట్ ఐటముకు వెడతాము.

శ్రీ జి. లచ్చన్న:— ఒకటిరెండు పాయింట్స్‌మీద క్లారిఫికేషను అడుగుతున్నాను కాని చర్చలు తర్జనభర్జనలు ఇందులో ఏమీ లేవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.— మీరుక్లారిఫికేషను అంటే దానికి ప్రత్యుత్తరం రావాలి, తరువాత సందేహం వస్తుంది. ....

శ్రీ జి. లచ్చన్న:—మీరు అలా చేసివుంటే యీపాటికి మేము క్లారిఫికేషను అడగడం, వారు రిప్లయి యివ్వడంకూడ జరిగివుండేది. అనుమానాలు తీరివుండేవి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—నెక్స్టట్ ఐటం ...

శ్రీ కె. గోవిందరావు:—ప్రభుత్వం ఇంతకుముందు ఎప్పుడైనా ....

శ్రీ వి. బి. రాజు:—రూల్సు ప్రకారం —అధ్యక్షులవారు చెప్పినట్లుగా దానిమీద అభిప్రాయాలు వెలిబుచ్చడానికి, క్లారిఫికేషన్సుకూ ఎంతో వ్యవధివుంది.

శ్రీ జి. లచ్చన్న:—శాసనసభలో స్టేటుమెంటు చేశారు, సభ్యులకు క్లారిఫికేషను కోసం అడగడానికి హక్కులేదంటే కూర్చుంటాము. సభ్యులకు స్టేటుమెంటు మీద క్లారిఫికేషను అడిగే హక్కు వుంది,

శ్రీ వి. బి. రాజు :—బడ్జటు సమయంలో ఎంత ఇన్‌ఫరమేషను కావాలన్నా, ఎంత క్లారిఫికేషను కావాలన్నా చెప్పవచ్చు, ఇప్పుడు సమాచారం కూడ లేదు.

Sri G. Latchanna :—On a point of Order Sir. మంత్రిగారు ఒక స్టేటుమెంటు చేసినప్పుడు క్లారిఫికేషను అడిగే అవకాశం సభ్యులకు వుంటుందా, వుండదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—రూలు లేదు. స్టేటుమెంటు చేయడంతోటే క్లారిఫికేషను అడగాలి, వారు జవాబు చెప్పాలి అని ఎక్కడైనా వుందా ?

శ్రీ జి. లచ్చన్న :—మీరు రూలు లేదని చెబితే కూర్చుంటాను. కన్వెన్షను వున్నదా లేదా ? ఉన్నది, పాటిస్తున్నాము.

Mr. Deputy Speaker :—It is very clear. "A statement may be made by the Minister on a matter of public importance with the consent of the Speaker, but no debate shall be raised."

Sri G. Latchanna :—It is not a debate. I want a point of clarification. It is not a debate. I cannot agree with that conclusion. I want some point of clarification. Have I got a right to ask it or not ?

Mr. Deputy Speaker :—Please bear with me. The hon. Member got a right but there are so many opportunities to raise at some other time.

Sri G. Latchanna :—The statement is made just now. We have to consider that statement. So we have to get clarification.

Mr. Deputy Speaker ; —In view of the importance attached to the statement, in view of the...

శ్రీ జి లచ్చన్న :—ఇంపార్టెన్సు వున్నది కాబట్టే అడుగుతున్నాము. లేకపోతే ఎందుకు అడుగుతాము. ఇంపార్టెన్సు లేకపోతే చిత్తుకాగితంలో పడేద్దుము. ఇంపార్టెన్సు వున్నది కాబట్టే అడుగుతున్నాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—అట్లాగ లేదు.

Sri G. Latchanna :—Why should he do it now ?

Mr. Deputy Speaker :–I t is only to give time for thinking.

శ్రీ జి. లచ్చన్న :—థింకింగ్‌కు నాకు హెల్పు చేయమని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీకు టైము వుంటుంది కదా.

శ్రీ జి. లచ్చన్న:—అది న్యాయం కాదు అది డిబేటుకాదు, క్లారిఫికేషను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్;—ఒకటి రెండు ప్రశ్నలు అనేటప్పటికి మళ్లా యింకా సందేహాలు వస్తాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—కన్వెన్షను క్రింద హక్కువుంది 'అంటున్నారు, మీరు అలా చేస్తే యీపాటికి అయిపోయేది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—దానిమీద డిస్కషను వస్తుంది....

శ్రీ వి. బి. రాజు:—ఇప్పుడే పాలసీ స్టేటుమెంటు చేశాను. వారే సెలవిచ్చినట్లు మనమంతాకూడ అర్థం చేసుకొని యీ చర్చలలో పాల్గొనడానికి సమాచారం, క్లారిఫికేషన్సు-ఏమి కావాలన్నా ప్రతిరోజుకూడ అవసరమైతే అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. తొందరగా బిల్లు తెచ్చి గోతులోకి నెట్టకుండా స్టేటుమెంటు రూపంలో తెచ్చి ప్రజాభిప్రాయానికి, సభ్యులకు, ప్రెస్‌కు అవకాశం యిచ్చి సరైన శాసనం చేయాలనే వుద్దేశం వుంది. క్లారిఫికేషన్సు యివ్వడానికి తయారుగా వున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—మేము ఆలోచించుకోడానికని ఒక స్టేటుమెంటు చేశారు. ఒక సందేహం నివారణ చేసుకుంటే మా ఆలోచనకు సక్రమంగా వుంటుందంటారా లేక సందేహంతోనే ఆలోచన చేసుకోమంటారా? పది రూపాయలలోపు వారిని అందరినీ కూడ ఎలిమినేట్ చేస్తాము అన్నారు. పది రూపాయలలోపు అనేది మొదట ఒకటి, రెండు సూత్రాలలో చెప్పినట్లు....62కు పూర్వం శిస్తు హెచ్చించకముందువున్న పది రూపాయలా లేక శిస్తు హెచ్చించిన తరువాత వచ్చిన పది రూపాయలా? ....

Mr. Deputy Speaker:— I have not allowed that; You are going on........

శ్రీ జి. లచ్చన్న:—అయితే, ఏ బేసిస్ మీద మమ్ములను ఆలోచించుకోమంటారు? స్టేటుమెంటులో ఇది క్లియర్‌గా లేదు. పది రూపాయలలోపు శిస్తువారిని ఎలిమినేట్ చేస్తాము అన్నారు. అది హెచ్చించిన తరువాతదా లేక హెచ్చించకముందు వున్నదా?

Mr. Deputy Speaker:—Now I would invite to next item-Papers to be laid on the Table.

Sri G. Latchanna–: On a point of order, Sir. డౌట్ రెయిజ్ చేయడానికి నాకు ఎలిజిబిలిటీ వుంది. పది రూపాయలలోపువారిని ఎలిమినేట్ చేస్తామన్నారు. అది శిస్తు హెచ్చించిన తరువాతనా, హెచ్చించకముందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రెవిన్యూ మంత్రిగారు మనవి చేసినది ఏమంటే- వారడిగిన ప్రశ్నలకు ఆ స్టేటుమెంటులోనే సమాధానాలు వుంటాయి. చదువుకోవాలని వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—నేను చదివాను. అందులో నా ప్రశ్నకు సమాధానం లేదు. నాకు అంతే అర్థమైంది, అయితే వారి చదువుకు ఏవిధంగా అర్థమైనదో మాకు చెప్పి హెల్ప్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు ఇంటికివెళ్లి చదువుకుంటే అర్థమవుతుంది.

శ్రీ జి. లచ్చన్న :—ఇక్కడ వున్నది. అర్థం కాలేదని అడుగుతుంటే...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారికి అర్థం కాకపోతే నేను హెల్ప్ చేయలేను.

శ్రీ జి. లచ్చన్న :—సభానాయకులకు—వారి చదువుకు—ఏమి అర్థమైనదో నాకు చెప్పమంటున్నాను. వారి అర్థం ఏమిటో నాకు చెప్పరా ?

Mr Depuly Speaker :—It is all right. He has raised a point of order. He may give it in writing under what rule he is raising this point of order. Then I shall give my own ruling on it. He wanted some clarification. The hon. Minister has said that he has no papers to give all the material required.

Sri G. Latchanna :—No material is required for this. The statement is made by the Minister. He says that Rs. 10 and below will be eliminated. వారి మనసులో వున్నది చెప్పడానికి మెటీరియల్ ఏమి కావాలి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లచ్చన్నగారు ఆవేశం మానేసి దయచేసి బయటకు వెళ్లి ఒకసారి చదువుకుంటే వారి ప్రశ్నకు సమాధానం వారికే తెలుస్తుంది..

శ్రీ జి. లచ్చన్న :—అది too much. పదే పదే అట్లా రిపీట్ చేయడం too much. ఎన్నిసార్లు చదివినా యీ స్టేటుమెంటువల్ల అది క్లియరు కాదు. ఈ స్టేటుమెంటులో వున్న తెలుగుభాష నాకు అర్థమైనంతవరకు నేనడిగిన ప్రశ్నకు ఇందులో సమాధానం లేదు. ఉన్నది అంటే వారిని చదివి చెప్పమనండి.

(Mr. Speaker in the Chair.)

"ఈ శాసనం చేసిన పిమ్మట మొత్తం రూ. 10 లు లేదా అంతకు తక్కువ భూమి శిస్తు చెల్లించే మెట్ట భూములుగల పట్టాదారులందరిని భూమి శిస్తు చెల్లింపు నుండి మినహాయించాలని సంకల్పించబడింది"—అని ఇందులో వ్రాశారు.—అంటే పెంచిన తరువాత వచ్చిన రూ. 10 అనేకదా—ఆ మాట చెప్పడానికి ఎందుకు సందేహిస్తున్నారు. ఆ మాట చెప్పడానికి ఎందుకు సందేహిస్తున్నారు. చేయబోయే Act 1962 జూలై నుంచి అమలులోనికి వస్తుందని అంటున్నారు. అంటే ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వమ్ము చేయడానికి ఉద్దేశించబడిందా లేదా అనేది మరొక ప్రశ్న.

శ్రీ వి. బి. రాజు :—బడ్జెటు సమయంలో clarifications కు కాని information ఇవ్వడానికి కాని ఎక్కువ సమయం ఉంటుంది. రేపో, ఎల్లుండో బిల్లు ప్రవేశపెట్టడం లేదు కదా. తప్పకుండా ప్రభుత్వం information అందజేస్తుంది. అనేక విషయాలు చర్చకు వచ్చేవి ఉన్నాయి. ఇపుడు చర్చచేయకుండా ఉంచేవే ఉత్తమ సాంప్రదయం అవుతుందేమో అనుకుంటున్నాను.

Mr.Speaker :—It is not a question of discussion. Now people paying land revenue below Rs. 10 will be exempted from payment of land revenue, i, e., after the new Act comes into force అంతేకదా. క్రొత్త చట్టం అమలులోనికి వచ్చినతరువాత రూ. 10 లు కాని అంతకు తక్కువ ఉన్న శిస్తును కాని మినహాయిస్తున్నాము అన్నారు. That is very clear. ఇప్పటి ప్రకారం రూ. 10లు కాని అంతకంటే తక్కువ కాని pay చేసేవారికి

మినహాయింపు ఉండదన్నమాటే. After enhancement only, people paying Rs. 10 or below will be exempted from payment of land revenue. That sentence by itself is very clear.

శ్రీ జి. లచ్చన్న :—తమరు clear చేశారు సంతోషం. అయితే దీనివల్ల 60% "శాతంగా ఉన్న 40 లక్షలమంది చిన్న పట్టాదారులకు" లాభం కలుగుతుందని చెప్పారు. క్రొత్త చట్టం క్రింద పెంచిన తరువాత కూడా లాభంపొందే 40 లక్షల పట్టాదారుల జాబితాను బిల్లుతోబాటు ప్రవేశపెట్టగలరా ?

Mr; Speaker : -That is only an "anchana". It may be 40 lakhs or 40 thousand. What they think is that 40 lakhs of people may be benefited.

శ్రీ వి. బి. రాజు :—అందుకే ఒక ప్రశ్న నుండి మరొక ప్రశ్న వస్తుంది కాబట్టి. నేను చెప్పాను-ఇది ఒక అంచనా, అందాజ్ ఒక estimate.

Mr. Speaker : Approximately so many people may be benefited. It may be correct or it may not be correct.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బడ్జెటును 22 వ తేదీన ప్రవేశపెడతారు, ఈ లోపున దీనిపై రెండు గంటలు చర్చ పెడితే మేము ఏదైనా అడగడానికి వారు ఇవ్వడానికి అవకాశం ఉంటుదేమో ఆలోచించండి.

Mr. Speaker :-The very object with which Sri V. B. Raju made a statement was to invite suggestions not only of the members but the general public also. If he wants opportunities for full discussion for expressing his views, certainly I will try to provide an opportunity.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బడ్జెటు వచ్చేలోగా రెండు గంటలు మనం discuss చేస్తే మేము అడిగేది, వారు, వారు చెప్పేది అన్నీ ప్రజలకు పోతాయి. బిల్లు వచ్చేనరికి ప్రజలు educate అవుతారు.

Mr. Speaker :— We will see if we can find some time.

PAPERS LAID ON THE TABLE

Amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963.

Sri K. Brahmananda Reddy :—I beg to lay on the Table a copy of notification issued with G.O. Ms. No. 290, General Administration (Services-A), dated 28-3-1967 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of article 320 of the Constitution.

Amendment to rule 102 of the Andhra Pradesh Motor Vehicels Rules 1964.

Sri K. Brahmananda Reddy :—I beg to lay on the Table a copy of G. O. Ms. No. 200, Home (Transport-I) dated 2nd February 1967 containing an amendment to rule 102 of the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act 4 of 1939).

Amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

Sri K. Brahmanada Reddy :—I beg to lay on the table copies of the following Government Orders with statement of amendments together with an explanatory note appended thereto, issued to the Andhra Pradesh Motor Vehicles Rules 1964, as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act 4 of 1939).

(1) G. O. Ms. No. 2763, Home (Transport-I) Department, dated 27-12-1966.

(2) G. O. Ms. No. 258, Home (Transport-I) Department, dated 10-2-1967.

ANNUAL FINANCIAL STATEMENT FOR 1967-68 AND SUPPLEMENTARY FINANCIAL STATEMENT FOR 1966-67 OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

Sri K. Brahmananda Reddy :-I beg to lay on the Table under sub-section (3) of section 61 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) a copy of the Annual Financial Statement for 1967-68 and Supplementary Financial Statement for 1966-67 of the Andhra pradesh State Electricity Board.

RULES ISSUED UNDER ANDHRA PRADESH PUBLIC LIBRARIES ACT, 1960.

The Minister for Education (Sri T. V. Raghavulu) :-I beg to lay on the Table under sub-section (3) of section 25 of the Andhra Pradesh Libraries Act, 1960 a copy each of the following Orders of Government relating to the Rules issued under Andhra Pradesh Public Libraries Act, 1960 :

1. G. O. Ms. No. 586, Education, dated 15-3-1967.
2. G. O. Ms. No. 674, Education, dated 21-3-1967.
3. G. O. Ms. No. 675, Education, dated 21-3-1967.

Mr. Speaker :-Papers laid on the Table.

BUSINESS OF THE HOUSE

Sri T. Nagi Reddy :—I had sent two Adjournment Motions, Sir, one in relation to the R. T. C. and its problems and the other in relation to the rising prices of foodgrains.

Mr. Speaker :—We will take up day after tomorrow because there is no time. I would like to hear him at length and also the Minister at length.

Sri T. Nagi Reddy :—All right, Sir.

Mr. Speaker ; If he wants, me to take up, I have no objection even now, but there is no time. We will take up immediately after question hour, day after tomorrow.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బరంపురం చుట్టు ప్రక్కల ఏరియాలో ఆంధ్రులను ఒరిస్సా వారు చాలా హింసిస్తున్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం protection ఇచ్చి .. ..

Mr. Speaker :—The hon. Member has given some notice. I think I have admitted. If it is not admitted I will consider again. I wanted some information, i. e., the places where they are being harassed and the manner in which they are harassed. I will fix a date. I will ask the Cheif Minister to make a statement. He can furnish the information. He will get the endorsement.

GOVERNMENT MOTIONS

re:-Election to the State Library Committee.

Sri T. V. Raghavulu :-Sir, I beg to move :

"That in pursuance of clause (g) of sub-section 2 of section 3 of Andhra Pradesh Public Libraries Act, 1960 (Act 8 of 1960), this Assembly do proceed on a date to be fixed by the Hon. Speaker to elect four members to the State Library Committee constituted under sub-section (1) of section 3 of the Andhra Pradesh Public Libraries Act, 1960."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That in pursuance of clause (g) of sub-section 2 of section 3 of Andhra Pradesh Public Libraries Act, 1960 (Act 8 of 1960), this Assembly do proceed on a date to be fixed by the Hon. Speaker to elect four members to the State Library Committee constituted under sub-section (1) of section 3 of the Andhra Pradesh Public Libraries Act, 1960."

The motion was adopted.

Mr. Speaker :—With reference to the motion of the Minister for Education regarding election of four members of the Assembly to the State Library Committee, I fix 1 p. m. on 27-6-65 as the time within which nomination papers of candidates for election to the State Library Committee should reach the Secretary, Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled in viz., 4, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method, i. e., direct election and not in accordance with the principle of proportional representation by single transferable vote.

re:-Election to the Board of Industries.

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :-Sir, I beg to move :

"That with reference to clause (b) of sub-section (1) of section 3 of the Andhra Pradesh (Andhra Area) State Aid to Industries Act, 1922 (Act V of 1923), this House do proceed on a date to be fixed by the Honr. Speaker to elect two persons to be members of the Board of Industries constituted under the said section."

Mr. Speaker :-Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అధ్యక్షా, ఇప్పుడు మనం ఇండస్ట్రీస్ బోర్డుకి మెంబర్సును పంపిస్తున్నాము. ఇదివరకు తమదృష్టికి తెచ్చాము. ఎస్టిమేట్సు కమిటీలో వివరించి మాట్లాడాను. ఆ రిపోర్టు శాసనసభ ముందు పెట్టారు. మన

మెంబర్సు అడిగినవాటికి అక్కడ జవాబు చెప్పరు. కావలసిన మెటీరియలు ఇవ్వరు. అటువంటప్పుడు అక్కడికి ఊరికే వెళ్ళిరావడంవల్ల ప్రయోజనం ఏముంది?

Mr. Speaker:—We are going to send our representative from the Assembly. Representatives who participate in the debate - let them bring it to the notice of the Assembly. Please send a report.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అడిగిన యిన్ఫర్మేషను డైరక్టరు యివ్వకపోతే మెంబరుగా వెళ్లినందువల్ల ప్రయోజనం లేదు.

మిస్టర్ స్పీకర్ :—మెంబర్సుగా ఉన్నవారు వర్కింగులో వచ్చిన డిఫికల్టీ మినిస్టరుగారికి చెబితే, శాసనసభ దృష్టికి తేస్తే దానిపైన చర్య తీసుకోనడం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు యేమయినా తెలిస్తే కదా దృష్టికి తేవడానికి. అడిగిన యిన్ఫర్మేషను యివ్వనిదే యెట్లా తెలుస్తుంది.

Mr. Speaker :—Let them give notice.

Sri Vavilala Gopalakrishnayya :—They must be informed well. Then only they will be useful in the Committee.

Mr. Speaker :—Let the hon. Minister please keep it in mind.

Sri B. V. Gurumurthy :—Sir, if the members chosen to serve on the Committee bring to our notice any information that is not provided to them, we will look into it.

Sri Vavilala Gopalakrishnayya :—Let us think of the future in the light of what happened in the past.

Mr. Speaker :—It is a good thing that he is bringing this to the notice of the Government. Necessary action will be taken.

Now, the question is :

"That with refernce to clause (b) of sub-section (1) of section 3 of the Andhra Pradesh (Andhra Area) State Aid to Industries Act, 1922 (Act V of 1923), this House do proceed on a date to be fixed by the Hon'ble Speaker to elect two persons to be members of the Board of Industries constituted under the said section.."

The motion was adopted.

Mr. Speaker :—In accordance with the regulations made for the conduct of elections according to proportional representation by means of single transferable vote, I fix 1 p. m. on 27-6-67 as the time before which notice of nominations for election to the Board of Industries should reach the Secretary Legislature,

GOVERNMENT RESOLUTIONS

re:- ELECTIONS TO THE ZONAL AND DIVISIONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE

(SOUTH EASTERN RAILWAY, WALTAIR DIVISION)

The Minister for Communications (Sri J. V. Narsinga Rao) :—I beg to move.

"That as the South Eastern Railway, Administration have requested the Government to communicate the name of the representative of the Andhra Pradesh Legislature to serve upto 31st December, 1967 on the Divisional Railway Users' Consultative Committee, Waltair Division, this Assembly do recommend to the Government to communicate to the General Manager, South Eastern Railway the name of the Member elected by this Assembly to serve on the Committee upto 31st December, 1967".

(SOUTH EASTERN RAILWAY ZONE)

"That as the South Eastern Railway Administration have requested the Government to communicate the name of the representative of the Andhra Pradesh Legislature to serve upto 31st March, 1968 on the Zonal Railway Users' Consultative Committee, this Assembly do recommend to the Government to communicate to the General Manager, South Eastern Railway the name of one Member elected by this Assembly to serve on the Committee upto 31-3-1968".

(SOUTH CENTRAL RAILWAY, VIJAYAWADA DIVISION)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో సౌకర్యాలు ఎలా ఉన్నా యితర రాష్ట్రాలలో వేసిన పన్నులు మాత్రం మనకు సమానంగా ఉండేందుకు ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మద్రాసు రాష్ట్రంలో యింత పెంచారు కనుక మనం దీనిని పెంచుతున్నాము అన్నారు. మద్రాసురాష్ట్రంలో బియ్యం పడి రూపాయికి యిస్తున్నారు. ఈ ప్రభుత్వం కూడ బియ్యంపడి రూపాయికి యిచ్చి యిది వేస్తే భారం తగ్గింది అనుకోవచ్చు. బాగా ఉండేది. కేరళ రాష్ట్రంలో వాళ్ళకు industrial development లేకపోయినప్పటికీ, free education చాల యిచ్చారు. ఆ విధంగా మనం కూడ యిక్కడ యిచ్చి యిది వేస్తాము అంటే కొంత ఒప్పుకో వచ్చు. మైసూరు రాష్ట్రంలో వేశారు అని చెప్పారు. అక్కడ electricity ఎక్కడికి కావాలంటే అక్కడ యిచ్చి బాగా వెలిగించి, వ్యవసాయమునకు గాని, పరిశ్రమలకు గాని rates తగ్గించి యిస్తున్నారు. ఆ మాదిరిగా యిక్కడ చేస్తారా ? ఈ మూడు మాత్రం ముట్టుకొనేది లేదు. వాళ్ళు వేసిన పన్నులు మాత్రం ముట్టు కుంటాము అంటే basical గా చాల తప్పు అని మనవిచేస్తున్నాను. Stamp duty ఎక్కువచేస్తాము అంటున్నారు. ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ లో stamps దొరుకుతున్నాయా? Stamps దొరకకపోతే పాతవి అన్నీ ఎక్కడ దొరికితే అక్కడ ముందుగా కొను క్కొని 100 రూపాయల stamp 200 రూపాయలకు, 200 రూపాయల stamp 300 రూపాయలకు అమ్ముతున్నటువంటివి ఉన్నాయి. నేను ఈ విషయం రిజిష్ట్రారు గారికి ఉత్తరం వ్రాశాను. అన్నీ supply అవుతున్నాయని చెప్పారు. అక్కడ District Treasury Officer మాకు రానేలేదు అని చెప్తారు. కాని ఊళ్ళల్లోకి పోయి విచారిస్తే సామాన్య చిన్న stamps కూడ దొరకక పెద్ద stamp, రూపాయి పెట్టాలంటే రెండు రూపాయల stamp, యిప్పుడు తెలియకుండానే ప్రజానీకం ప్రభుత్వానికి విధిలేక బాధతోటి చెల్లిస్తూ ఉన్నది. ఇదంతా వీరు ఆదాయంలో లెక్క వేసుకొని చెప్తున్నారు. వీటి అన్నిటికన్న యింకో ముఖ్యవిషయం ఉన్నది. Stamp duty మార్పు చేసినప్పుడల్లా ఎవరికి ఉపయోగం అంటే - ప్రతి Sub-Registrar Office లో అతనికి జీతం లేకుండానే ఉద్యోగం యిప్పించవచ్చు. ఏ registration కు కూడ గవర్నమెంటు duty ఎంత ఉన్నదో అంత తీసుకోకుండా చేసిన ఒక Sub-Registrar Officer దొరకడు. ఎవరైనా ఉంటే పిచ్చివాడి క్రింద లెక్క. అది ఎన్ని మారులు చెప్పినప్పటికి విచారించేవాడు లేడు, అది అలవాటు అయిపోయింది. ఏమంటే—ఈ పూట చేయను అంటారు. వచ్చి రాకపూర్వమే ఈ పూటకాదు పొమ్మని త్రోసివేస్తారు. ఆ విషయము ఏ అధికారికి చెప్పుకొన్నప్పటికి Registration Department లో జరుగుతున్నటువంటి పెద్దపొరపాటును దిద్దగలిగిన ప్రభుత్వం యింతవరకు రాలేదు. అధికారులు రాలేదు. ఆ విధంగా బాధపడుతున్నారు. మన రాష్ట్రంలో చాల ఆదాయము తగ్గిపోయింది. ఇది వచ్చి ఉండాల్సింది. ధరలు పెరిగినవి కనుక మనం యిప్పుడు పెంచవచ్చునంటున్నారు. భూమి ధర పెరిగింది.

అందువల్ల పెంచవచ్చును అంటున్నారు. భూమి ధర పెరిగింది కనుక proportionate గా గవర్నమెంటుకు డబ్బు వస్తున్నది. అయితే under valuation అంటున్నారు. Under valuation ఎవరు చేస్తున్నారు? సామాన్యులు ఎవరూ under valuation చేయలేరు. ఊళ్ళో ఉన్నటువంటి భూస్వాములు Sub-Registrar కు ఎక్కువ లంచం యిచ్చేస్తే ఆయన under valuation ఒప్పుకొని చేసినందువల్ల జరుగుతున్నది. కనుక under valuation సామాన్యుడి దగ్గర జరగడంలేదు. నోరు ఉన్నవాడి దగ్గర పలుకుబడి ఉన్నవాడి దగ్గర జరుగుతున్నది గాని యింక ఎక్కడా జరగడంలేదు. Under valuation ఎవరు పట్టుకుంటున్నారు? ఇంతవరకు under value ఎన్ని చేశారు? వాటిని ఎవరైనా పట్టుకుంటున్నారా? పట్టుకోవడంలేదు. Under value అంటే ఒక్కటే లెక్క. Sub-Registrar దగ్గరకుపోయి 100 రూపాయలు stamp పెట్టాల్సిన దానిని 50 రూపాయలు కట్టి ఆయన ముడుపు ఆయనకు చెల్లించినట్లయితే అర నిముషంలో పంపిస్తారు. ఆయన ముడుపు ఆయనకు చెల్లించకపోతే 5 రోజులు త్రిప్పుతారు. త్రిప్పినందువల్ల ఈ ఖర్చు ఆ ఖర్చు కలిసి 100 రూపాయలు అవుతుంది. అక్కడ ఉన్నటువంటి టౌట్లు యిచ్చి పొందయ్యాలంటే ఎందుకు వచ్చిన ఈ అవస్థ అదే నయము అని యిచ్చి పోతున్నారు. వాటిని ఏమైన check చేశారా? ఇది అలవాటు అయిపోయింది. సొసైటిలో ఒక భాగం అయిపోయింది. Cancer జబ్బు ఎట్లా అయితే ఒంటినిండా ఎక్కిపోతున్నదో అట్లాగే ఒళ్ళంతా ఎక్కిపోతుంటే, Cancer తో బాధ పడవలసిందే ననే పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకువస్తుంటే ఏమి చేస్తాము? ఆ వైపుగురించి వారు ఆలోచించరు. పైగా ఒకటి చెపుతున్నారు. 5 సంవత్సరాల క్రితం జరగాల్సింది ఈ ప్రభుత్వం మీద బాధ్యత పడ్డది అంటున్నారు. బహుశః ఈ గౌరవము బసవ రాజుగారికి యివ్వాలని వాళ్ళు reserve చేసి పోయినారేమో! అందరి మీద పన్ను వేసే కంకణము ఏ. బి. రాజుగారు వచ్చే మొట్ట మొదటిలో కట్టుకొని బయలుదేరారు. రెవెన్యూ మంత్రిగాని, ఫైనాన్సు మంత్రిగాని యిద్దరు యిదివరకు ఉన్న relief యివ్వడానికి ప్రయత్నించడం లేదు. డబ్బు పోతున్నది ఇవ్వము అంటున్నారు. రు. 5 కోట్లు రావలసింది మనం యింతవరకు తీసుకోలేదే ఎంత అన్యాయం జరిగింది అంటున్నారు.

ఇక Act ను గురించి ఆలోచిద్దాము: Promissory note కు మొట్ట మొదట అణా ఉండేది. అది మార్చారు. డిసిమల్ కాయిన్ వచ్చింది. అణా అంటే బాగా లేదు. 10 పైసలు అన్నారు. 10, 15 చేస్తే యిబ్బంది వస్తుంది వస్తుంది కనుక 20 అన్నారు. అంటే Coin మార్చినప్పుడు సామాన్య మనిషిమీద పడాలి. గవర్నమెంటుకు అవసరం వచ్చినప్పుడు సామాన్య మనిషిమీద పడాలి. గవర్నమెంటు adjustments వచ్చినప్పుడు సామాన్యుడిమీదనే పడాలి. 10 పైసల బిళ్ళ దొరకకపోతే దానిమీద వచ్చేటటువంటిది వాడి నెత్తినపడాలి. ఇన్ని disadvantages వాడికే రావాలా? ప్రభుత్వం ఏమి పొందదా? ఈ disadvantages అన్నీ సామాన్య మానవుడి మీద పెట్టేసి ప్రభుత్వం మాత్రం వస్తుంది, తీసుకుంటున్నాము అని అంటే క్రింది administration ఏమి జరుగుతోందో చూస్తున్నారా? స్టాంప్స్ మూడు రకాలన్నారు. రెవిన్యూ స్టాంప్స్ గురించి సెంట్రలు గవర్నమెంటు

అక్కౌంటు యిస్తుందా? ఎట్లా యిస్తుంది? స్టాంప్స్ లెక్కవేసేది కాదు. రెవిన్యూ స్టాంప్స్ నోట్లమీద అతికిస్తారు. దానికి అక్కౌంటు లేదు. ఆంధ్ర రాష్ట్రంలోవున్న పోస్టు ఆఫీసులలో అమ్మబడిన రెవిన్యూ స్టాంప్స్ లెక్కకట్టి మనకు యిస్తున్నారా? లేకపోతే ఇంకొక అక్కౌంటు ఏమైనా వుందా? అది చెబితే అర్థం చేసుకుంటాము. జుడిషియల్ స్టాంప్స్, నాన్ జుడిషియల్ స్టాంప్స్ వున్నాయి. నాన్ జుడిషియల్ స్టాంప్స్ అవైలబిలిటీ లేదు. అప్పుడప్పుడు దయదలచి పది, పదిహేను యిస్తుంటారు. గుంటూరు జిల్లాలో స్టాంపులు దొరకడం లేదని అనేక వూళ్లనుంచి ప్రజలు కంప్లయింట్ చేస్తున్నారు. మేము ఒక సూచన చేశాము. పోస్టాఫీసులో టెలిగ్రాములకన్నిటికీ స్టాంపులు కొనడం మొదలు పెట్టితే స్టేషనరీ వేస్ట్ అవుతుందని టెలిగ్రాములకు డబ్బులు యిస్తే రశీదులు యిస్తాము అన్నారు. అది బాగుంది. అప్పుడు ఎక్కువ, తక్కువ చెల్లించవలసిన పనిలేదు. స్టాంపు కొనాలంటే—అది దొరకకపోతే రిజిస్ట్రేషను చేయరు. ఆ డినామినేషను దొరకకపోతే అంతకుపై డినామినేషను కొనాలి కాని లోయర్ డినామినేషను అయితే రిజిస్ట్రేషను చేయరు. అటో డినామినేషను అంటే కొంత వేస్ట్ అవుతుంది. స్టాంపులు దొరకక తెల్లకాగితాల మీద వ్రాసుకొని లిటిగేషనుతో ప్రజలు బాధపడుతున్నారు. గవర్నమెంటు యిస్తానన్న స్టాంపులు అవైలబిలిటీ లేనందువల్ల వారికి వస్తున్న యిబ్బందుల నుంచి-సివిక్ రెస్పాన్సిబిలిటీ ఫీల్ అయి, అడ్మినిస్ట్రేషను సహాయం చేయకపోతే యింకెవరు చేస్తారు? స్టాంప్ డ్యూటీ ఎక్కువ చేస్తున్నారు, కాని స్టాంప్స్ అవైలబిలిటీ వుంటుందని వారికి విశ్వాసం వుందా? వారి అడ్మినిస్ట్రేషనులో స్టాంపులు అవైలబుల్ కావు, కాజాలవు, చేయించలేరు. దీనికి వే అవుట్ ఆలోచించాలి. సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషను ఫీజు డబ్బులో తీసుకుంటున్నారు. స్టాంపులు తీసుకుంటున్నారు. ఈ రెండూ కూడ డబ్బులోనే తీసుకుని రశీదు యిచ్చే పద్ధతి చేస్తే బాగుంటుంది కదా. డాక్యుమెంటు మీద రశీదు నంబరు వేసుకోవచ్చు. రిజిస్ట్రేషను బుక్‌లో కూడ ఆ నంబరు ఎక్కుతుంది. ఆ విధంగా చేస్తారా? పత్రికలలో చూచి, ప్రజలంతా స్టాంప్స్ లేకుండా డ్యూటీ వేస్తున్నారు ఏమిటని అంటున్నారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం ఆలోచించాలి. జుడిషియల్ స్టాంప్స్ గాని, నాన్ జుడిషియల్ స్టాంప్స్ గాని అవైలబిలిటీ లేకపోతే మనం చేసిన స్టాంప్ డ్యూటీ యొక్క నిష్ప్రయోజనం. సివిల్ అడ్మినిస్ట్రేషను, సివిల్ ప్రొసీజరు కోడ్ నిష్ప్రయోజనం అవుతుంది. నిత్యవ్యవహారమంతా వృధా అవుతుంది. సెక్యూరిటీ యిచ్చాము కనుక దానిని మెయిన్‌టెయిన్ చేయాలంటే దానికి కావలసిన పేపరు కూడ వున్నప్పుడే సెక్యూరిటీ అవుతుంది, లేకపోతే లేదు. ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. వేయి రూపాయలకు యిల్లు అమ్ముకుంటే—92 రు.లు కడతారు. ఇప్పుడు అది 107 రు.లు అవుతుందంటున్నారు. ఇది అనెరన్డ్ ఇన్‌కం వచ్చేవారికి తేలికగా వుండవచ్చు కాని ఎరన్డ్ ఇన్‌కం—కష్టపడి సంపాదించేవారికి రూపాయి దొరకడమే కష్టంగా వుంది. ఆ రూపాయి బియ్యానికి ఉప్పుకూ పోతోంది. పంచదారకూడ లేదు. ఇల్లు ఎందుకు అమ్ముకుంటున్నాడు అంటే ఆ సంవత్సరం అతనికి గడవక కొనేవారు ఎవరైనా వున్నారా అని చూచి తక్కువ ధరకు అమ్ముకుంటున్నాడు. హైదరాబాదులో ఎకరం పదివేలకు, 20 వేలకు, 50 వేలకు కూడ అమ్ముతున్నారు

అంటున్నారు. అటువంటివారి మీద పూర్తి టాక్సేషను వేయవచ్చు. వారిని ముట్టుకోడానికి ధైర్యం లేదు. సామాన్య మానవుని మీద ఏదో ఒక వంక పెట్టి పన్ను హెచ్చు వేస్తున్నారు. కాపిటల్సు బ్యాక్ మీద లాస్ట్ స్ట్రా యిదేవరకు ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది లాయర్సు ఆ ఏమి వుంది, ఇదెంత టాక్సు అంటున్నారు. ఎక్కడైనా తల్లి గండం వుంటుంది, పిల్ల గండం వుంటుంది కాని ప్రధాన మంత్రి సాని గండం ఎక్కడ వుంది? మధ్యన లాయర్సుకు ఏమి బాధ వుంటుంది? నేను అందరి లాయర్లను ఏమీ అనడం లేదు. వారిది గొప్ప ప్రొఫెషను, వారికి నా నమస్కారములు..... ....

శ్రీ వి. బి. రాజు :—మనుష్యులను అనవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారిని అనవచ్చు. ఏమన్నా ఫరవాలేదు, వారు ఇమ్యూన్ అయిపోయారు. ఈ హెచ్చింపు చాల తక్కువ అని వారు అనవచ్చు. కాని క్రిందివారి విషయం, పైవారి విషయం ఆలోచించాలి. లోయర్ వాల్యుయేషను వేసి, సబ్ రిజిష్ట్రారును ముందు పెట్టుకొని, కలెక్టరు ఆఫీసులో నుంచి స్టాంపులు ముందే తెచ్చిపెట్టుకొని, డిస్ట్రిక్ట్ ఆఫీసర్సును పట్టుకొని, ఎవరికీ దొరకని కాగితాలన్నీ ముందే మూట కట్టుకొని తరువాత యిల్లు కాని రిజిస్ట్రేషను చేసుకునే వారున్నారు. ఆర్డినరీ మాన్‌కు స్టాంపులే లేవు. స్టాంపు వెండరు దగ్గర లేకపోతే, సబ్ రిజిష్ట్రారు దగ్గరకు వెళ్లమంటారు, అక్కడ వెడితే వారు టి.ఎస్.ఓ. దగ్గరకు వెళ్లమంటారు, వారు నాకె సప్లయి కావడం లేదంటారు, కావాలంటే ఒక సారికాదు అయిదు సార్లు వ్రాసి యిస్తాను అంటారు. అయితే, దీని కంతకూ రెస్పాన్సిబిలిటీ ఎవరిది? స్టాంపు డ్యూటీ పెంచడమే ప్రభుత్వం బాధ్యతా? ఆర్డినరీ మాన్‌కు స్టాంప్సు అవైలబుల్ అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత లేదా? ఇప్పుడు 50 పర్సంటు పెంచాము, ఏమి వుంది అంటున్నారు. చాల చిన్న బిల్లు అన్నారు. రెండు అక్షరాల బిల్లు అన్నారు. యు ఆర్ హాంగ్డ్ అంటే కూడ రెండక్షరాలే కదా. అయిపోయింది. 50 పర్సంట్ ఎన్‌హాన్స్‌డ్ అంటే ఒక్క సెంటెన్సుతో సరి పోయింది ఈ భారం అంతా ఎవరి మీద పడుతుంది? ఈ పించ్ ఎవరి మీద పడుతుంది? ఈ బిల్లు సరైనది కాదు, ఇది టైము కాదు, ఇది ఇన్‌ఫ్లేషనును యింకా పెంచడానికే ఉపయోగపడుతుంది తప్ప తగ్గించదని మనవి చేస్తున్నాను. అనెరన్డ్ ఇన్‌కం వున్నవారిని హెచ్చుగా టాక్సు చేయవచ్చు. క్లాజువారీ డిస్కషను వచ్చినప్పుడు ఇతర విషయాలు చెబుతాను. కాని ఇందులో ఒక మంచి పని చేశాము అన్నారు. నేనూ ఒప్పుకుంటాను. ఇప్పుడు యాడ్ చేసిన 75-ఎ. బాగానే వుంది. ఇది కూడ చూడడానికి సంతోషంగానే వుంది కాని ఉపయోగం మాత్రం లేదు. నా 17 సంవత్సరాల అసెంబ్లీ జీవితం లో అసెంబ్లీలో ఇంతవరకు ఒక్క రూలు మార్పు చేసి ఎరుగము. గవర్నమెంటు చేసిన రూల్సు చర్చకు కూడ రావడం లేదు. పార్లమెంటరీ డెమొక్రసీలో ప్రొవిజను కంటికి కనుపిస్తుంది కాని ఉపయోగపడదు. మెజారిటీ పార్టీ అధికారంలో వుంది. మెజారిటీ పార్టీ వున్నప్పుడు ఇతరులు ఏమి ఆలోచించినప్పటికీ, చివరకు ఓటింగు తప్పదు. ఒక మిత్రుడు క్రిందటిసారి అసెంబ్లీలోనే నేను వ్యతిరేకించాను కాని, అంతా ఒప్పుకుంటున్నారు కాబట్టి నేనూ

ఒప్పుకుంటున్నాను అని చెప్పారు. అది వారి తప్పుకాదు, ఆ సిస్టంలోనే వుంది. స్ట్రక్చరులో పున్న డిఫెక్టు అది. అందులో కొంత మంచి కూడ వుందనుకోండి. అడ్మినిస్ట్రేషనులోని మనుషులు అటూ ఇటూ పోతే కష్టం కాబట్టి అది వుండాలి. గవర్నమెంటు నోటిఫికేషనుతో చేయవచ్చు కాని యీ విషయంలో అసెంబ్లీకి రిగార్డు యిచ్చి యిక్కడకు తెచ్చినందుకు వారికి థాంక్స్. హావీటాక్షేషను తప్ప యీ బిల్లులో అంతరంటె ఏమీ లేదు. సబ్ రిజిష్ట్రార్సుకు ఇది—యీ బిల్లు వస్తే—మంచి పంట కాలం. దీనివల్ల సబ్ రిజిష్ట్రార్సు చాలా సంతోషిస్తారు. ఇది వారికి ఉపయోగపడుతుంది, తక్కిన వారికి బాధ పెట్టుతుంది. ఇది లాస్ట్ స్ట్రా అన్ ది కామిల్స్ బాక్ అవుతుంది. ఇతర రాష్ట్రాలను ఉదాహరణగా చూపించే ముందు అక్కడ సామాన్య జనానికి చూపించే ప్రయోజనం condition preceden గా చూపించిమీరు వేస్తే ఒప్పుకుంటాము, లేకపోతే భారం అవుతుంది, కాబట్టి oppose చేయవలసి ఉంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి.వి.కె రావు:—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ చాలా చిన్న బిల్లు అని చెప్పారు. ఇతర ప్రాంతాలలో అమలువేసిన రేట్లనే అమలు చేస్తున్నామని సులభంగా తేల్చివేసారు. ఈ side నుంచి మేము దానిని అంగీకరించదలచుకోలేదు, వాస్తవిక విషయాన్ని మన ప్రభుత్వం తక్షణమే గమనించాలని పదే పదే మేము హెచ్చరిస్తూ వచ్చాము. ధరలు విపరీతంగా పెరిగి నిరుద్యోగం తాండవిస్తున్న పరిస్థితులలో అవసరంగా ప్రజల వీపులమీద బరువు పెడితే దానిని ప్రజలు ఎన్నుకున్న మనిషి ఏ పార్టీకి చెందినవాడైనా అంగీకరిస్తే అది ప్రజాస్వామికానికి తీరనిదెబ్బ అవుతుంది. రెవెన్యూమంత్రిగారు ఈ బిల్లులను పెట్టదలచుకున్నాను ఈ పన్నులను వేయదలచుకున్నాను అని స్పష్టంగా ఖచ్చితంగా చెబితే నేను సంతోషించేవాణ్ని, కాని దురదృష్టవశాత్తు చట్టంలోని మాటను అయిదు పైసలను 10 పైసలక్రింద round up చేశామని మైసూరు, కేరళలోకూడ జరిగిందని చెప్పడం చాలా విచారకరమైన విషయం, 10పైసల స్టాంపునుంచి వందరూపాయిల స్టాంపువరకు పదే పేఅన్నారు. దీని తాత్పర్యం ఎక్కడకు దారితీస్తుందో చూడండి. 1899లో వచ్చిన Stamp Actకు బ్రిటిషువారిtime లో కూడా ఎక్కువగా పెంచలేదు, మనం ఆధిపత్యంలోనికి రాగానే ఎక్కడ సంపుఉన్నా ప్రజలనుంచి గుంజడానికి పూనుకోవాలని ప్రయత్నించడం దురదృష్టకరమైన విషయం. అందులో ఈ సమయంలో నాలుగవ జనరల్ ఎన్నికలు తరువాత దేశంలో పెద్ద మార్పులు వచ్చిన తరువాత ప్రపంచంలో యుద్ధం వచ్చిన తదుపరి ఆంధ్ర ప్రజలపై భారం ఈ విధంగానేకాదు, ఒక్కపైస భారం వేసినా challenge చేయవలసివస్తుంది, అనాలోచితంగా మంత్రిగారు దీనిని తీసుకువచ్చారు. డబ్బు కావాలనేది వాస్తవమే; కాదనము, ఆ side న మేము ఉన్నా ఎక్కువ ఆదాయం కావాలని తప్పకుండా అంటాము. ఇప్పుడు ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్న అంశాలు ఎన్నో ఉన్నాయి. ఎన్నో పద్ధతులలో లంచగొండితనం! అసమర్థతతో ఎంతో డబ్బు రాష్ట్రాలలో దుర్వినియోగం చేస్తున్నాం. ఈనాడు బ్లాక్ మార్కెట్ లో స్టాంపులను అమ్ముతుంటే ఆపడానికి ఎందుకు పూనుకోలేదు. నిజంగా ఆదాయం కావాలంటే బ్లాక్ మార్కెటు రేట్లలో

అమ్ముతున్నారు కదా, ఒక్కపైన అదనంగా వేస్తే కొన్ని లక్షలు వస్తుంది అంటే హర్షించేవాణ్ని మీ ఆధిపత్యం వచ్చిన తరువాత బ్యూరాక్రసీ చెప్పినదానికి ముద్రవేసి మాముందు పెట్టి అంగీకరించండి అంటే ప్రజలను చేయమన్న దావ్వాత చేయకుండా పోతాము. ఈ బిల్లు చాలా చిన్నది అని చెబుతున్నారు. కాని ఏమైనా ఆస్తిపాస్తులు అమ్ముకునేవారు, పిటిషన్లు పెట్టుకునేవారు అనేకమంది ఉంటారు. ఈ సందర్భంలో ఈ బిల్లును ఎదిరించదలచుకున్నాను. చాలా facts, details మంత్రిగారు ఇచ్చారు Facts, details విషయం కాగిది, వెయ్యి రూపాయలకు ఇల్లు అమ్మకుంటే ఇదివరకు రు 30 లు అయితే ఇపుడు రు 45 లు అవుతుంది. మిగతా వాటిపై ఖర్చులు పెరుగ లేదా. దానిని లెక్కలోనికి తీసుకుంటే 50% పెరుగుదల ఉండాలన్నారు. ఇందులో నుంచి లోకల్ బోర్డులకు వెళ్లేవి ఉన్నాయి కాబట్టి సంతోషించవచ్చును అనే విధానంలో చెబుతున్నారు. ఇదికూడా బ్యూరాక్రసీ సృష్టి చేసిన సలహాయే కావచ్చును. వి. బి. రాజుగారు తెలివితేటలేనివారని కాదు, డబ్బు కావాలి. వేసాము అంటూ చక్కని ఆర్గ్యుమెంటు ఇచ్చారు, కాని మేము వాటిని solve చేసే పరిస్థితిలో లేము. వేరే ఉద్దేశంతో ఆలోచించవద్దని కోరుచున్నాను. ప్రతిపక్షంలో ఉన్నాము అంటే అడ్డు వేయడమే ఉద్దేశంకాదు. ప్రభుత్వం పరిపాలన చేయడానికి భారం ఎక్కువయితే తొలగి పోవచ్చును; వేరే ప్రభుత్వాన్ని ఏర్పరుచవచ్చును. ఎక్కువమంది ఉన్న పార్టీ యే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే సూత్రంలేదు. మైనార్టీ పార్టీ వారుకూడా ప్రభుత్వాన్ని ఏర్పరుచవచ్చును. ప్రజలను పీడించడంకంటే కొద్దిరోజులు అపోజిషన్‌లో ఉండి చూస్తే బాగుంటుంది. డబ్బు ఎక్కువ కావాలని అధికార వర్గానికి చెబితే అధికారవర్గం ఏకదమ్ సూచనలు చేయడం, వాటిని ఇట్లా ప్రజలపై వేయడం చాలా అన్యాయమైనది. ప్రథమ reading లోనే దీనిని ఉపసంహరించుకోవాలని హెచ్చరిస్తున్నాను, అవసరమయితే తదుపరి క్లాజువారీ చర్చలో సూచనలు చెప్పదలచుకున్నాను. Thank you, Mr. Speaker.

శ్రీ కె. మునిస్వామి (బంగరిపాలెం): —అధ్యక్షా. స్టాంపు డ్యూటీని అధికం చేయడానికి గౌరవ అమాత్యులు ఇతర రాష్ట్రాలను ఉదాహరణంగా తీసుకుని ఇతర రాష్ట్రాలలో పెంచారు కాబట్టి మన రాష్ట్రంలో పెంచాలని చాకచక్యంగా మెప్పించడానికి ప్రయత్నం చేసారు. అయితే ఇతర రాష్ట్రాలలో ప్రజానీకం ప్రభుత్వం ద్వారా ఏవిధమైన సౌకర్యాలు పొందుతున్నది. అక్కడ జీవనభృతి ఏ స్థాయిలో ఉన్నది, మన రాష్ట్రంలో ప్రజల జీవనభృతి ఏ స్థాయిలో ఉన్నది అనే విషయాలు పన్నులు పెంచే పూర్వం ఆలోచించడం మనవిచేస్తున్నాను. మద్రాసు రాష్ట్రంలో మొన్నటి వరకు కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలన చేస్తూ అన్ని రంగాలలోను ఉన్నతమైన స్థాయికి తీసుకువచ్చింది, అయినప్పటికి మానవజీవనానికి అత్యవసరమైన ఆహార సమస్య విషయంలో వెనుకంజ వేయడంవల్ల ధాన్యం విషయంలో ఇతర రాష్ట్రాలపై ఆధారపడడంలోని కష్ట నష్టాలను ప్రజలు గుర్తించి ప్రభుత్వాన్ని మార్చాలని కంకణం కట్టుకుని కాంగ్రెసు పార్టీని ఓడించి ఇతర పార్టీని అధికారంలోనికి తీసుకువచ్చారు. వారు అధికారంలోనికి రాగానే ఆహార సమస్యను బాగుచేయడం ఎట్లా, ఇతర రాష్ట్రాలపై ఆధారపడకుండా ఆహారాభివృద్ధి చేయడం ఎట్లా అని ప్రతి ఒక్కరు దృష్టి కేంద్రీకరించి మొన్నటివరకు జీతం తీసుకోకుండా రూపాయికి 1½ సేరులు అమ్మేవరకు జీతం

తీసుకోము అని శాసన సభ్యులు, మంత్రులు కృషిచేసి ఈనాడు సాధించుకోగలిగారు. కాని మన ప్రభుత్వం రావడంతో యిది రెండవ సిట్టింగు. యెంతసేపయినా ప్రజలపైన పన్నుల భారం యెట్లా పెంచుదామనే ఆలోచనలో యెంతో తెలివి తేటలు, చాకచక్యం ఉపయోగిస్తున్నారుగాని అభివృద్ధి ప్రణాళికలను గురించి ఆలోచించలేక పోవడానికి కారణం అర్థం కావడం లేదు. పన్నులు వేస్తున్నామంటే గత పరిపాలనలో యే మాత్రం సౌకర్యం చేయగలిగాము, యీ పర్యాయం ఏమి చేయగలిగాము అని ఆలోచించవలసి ఉంటుంది. ఆ విధముగా చూసినప్పుడు ఎలక్ట్రిసిటీ విధానంలోనైతేనేం, రాకపోకల పరిసితులలో నైతేనేం, ఆహార పరిస్థితులలోనైతేనేం ప్రజలు నలిగి నాశనం అయిపోతున్నారు. రకరకాల పన్నుల భారం వలన కృంగి కృశిస్తున్నారని తెలుస్తున్నది. 50 శాతము 25 శాతము ప్రతి రంగంలోను పన్నులు వేయడానికి ప్రభుత్వం పూనుకుంటున్నది. కాని ఏమాత్రము, కాస్తా కూస్తా సౌకర్యం చేయడానికి వారు ఎందుకు పూనుకోవడం లేదని అడుగుతున్నాను. స్టాంపు డ్యూటీ విషయం మంత్రిగారు శలవిస్తూ ఏ కొద్దిపాటి ధనవంతుల మీద పడుతుంది, సామాన్య ప్రజలకు భారంగా కనిపించదు అన్నారు. కాని ఈ ధరలు పెరిగినా, యే పన్నులు పెరిగినా కష్టం అనుభవించేది సామాన్య ప్రజలేనని గుర్తించాలి. ఎందువల్లనంటే భూమి అమ్ముకోవడం ఏ పరిస్థితిలో జరుగుతుంది? తన జీవితాన్ని సౌకర్యవంతం చేసుకొనలేని పరిస్థితులలో పొలాన్ని అమ్ముకుంటారు. అలాంటి కష్ట పరిస్థితులలో ఆస్తి తెగనమ్ముకున్న వారిమీద మనం రాళ్లు వేయడం, వారు బ్రతకడానికి అవకాశం లేకుండా చేయడం అంటే మండుతున్న ఇంటిమీద కిరసనాయలు పోసినట్లవుతుందని గుర్తించాలి. స్టాంపుడ్యూటీ విషయం యింతకు పూర్వం శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు స్టాంపు దొరకకుండా బాధపడుతున్నారు ప్రజలు జూన్, జులై నెలలలో ప్రతి గ్రామంలో విద్యార్థులు కాండక్టు సర్టిఫికేటు కోసం తహసీల్దారుకు అర్జీపెట్టుకొనడానికి స్టాంపు దొరకక పిల్లలు అవస్థపడుతున్నారు. స్కూల్సులో అడ్మిషను చేసే సమయంలో తలిదండ్రులు పడేబాధ చూసినటువంటి వారికి తెలుస్తుంది. అటువంటి స్టాంపు డ్యూటీని పెంచడం అంటే ప్రభుత్వాన్ని మనం దూషింపచేసుకోవడం తప్ప ప్రజలకు సౌకర్యం చేసేదికాదు. అభివృద్ధి ప్రణాళికలకు ఏ మాత్రం సహకరించదు. చిన్నచిన్న విషయాలలో రిపోర్టు చేయాలన్నా, పోలీసు స్టేషనుకు స్టాంపు అవసరం. స్టాంపులు దొరకనందువల్ల ప్రజలు పడే బాధ పల్లెలలోనున్న వారికి తెలుస్తుంది. వారు సూచించినట్లుగా స్టాంపు లేకుండా ఉన్నటువంటి ఫీజు డబ్బు రూపంగా చెల్లించడానికి గవర్నమెంటు పర్మిషను యివ్వ వలసినదని కోరుతున్నాను తరువాత ఒకేసారిగా యింత రివిన్యూ శిస్తులు పెరిగాయి, రైతు చాలా బాధపడుతున్నాడని ఒకవంక వాదిస్తూ యీ నాడు ఇలాంటి పన్నులు పెంచడంవల్ల సామాన్య ప్రజలకు అన్ని సౌకర్యాలు చేయాలని ఊహతోఉన్న మనం ఈనాడు పన్నులు పెంచి ఏ మాత్రం డబ్బు కేటాయించలేము ఆ డబ్బు పెట్టి సౌకర్యము చేయలేమని గుర్తించాలి. దుబారా ఖర్చు అయే అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వంలో ఉన్నాయి. అలాంటి కార్యక్రమాన్ని పరిశీలనచేసి దుబారా ఖర్చును అరికట్టి ఆదాయమును పెంచుకోవాలి. పన్నులు వేసే కార్యక్రమం మూడు సంవత్సరాలు ఆపివేయడం మంచిదని సూచిస్తున్నాను. చుట్టు ప్రక్కల

రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీలు ప్రభుత్వాలు చేస్తున్నాయి. రకరకాలుగా ప్రజలను రంజింపచేయడానికి పన్నులు చేస్తున్నారు. అనేక రంగాలలో సరియైన జీవితం కల్పించడం కోసం పనులు చేసి ప్రజలను ఆకర్షిస్తున్నారు. మన రాష్ట్రంలో మాత్రం ధరలు పెంచడం పన్నులు పెంచడం జరుగుతున్నది. 10 రూపాయల శిస్తు రద్దుచేస్తామని యింతకుముందు మంత్రిగారు చెప్పారు. అది మాటవరకు సంతోషంగా ఉన్నదికాని 10 రూపాయలలోపు శిస్తు మెట్ట భూములున్నటువంటి వారికి మాత్రమే అన్వయిస్తున్నారు. అది మాగాణి భూములవారికి కూడా అన్వయించాలని కోరుతున్నాను. స్టాంపు డ్యూటీ పెంచడం ప్రభుత్వానికి మంచిదికాదని మనవిచేస్తూ సాధ్యమైనంతవరకు మూడు నాలుగు సంవత్సరాలు పన్నులు వేయకూడదని నిర్ణయానికి రావాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. సి. కేశవరావు (సంతనూతలపాడు):—రివిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టినది చాల చిన్న బిల్లు. అపోజిషను పార్టీవారు మాట్లాడినంత వరకు యిప్పుడు చాల మంది దానిని వ్యతిరేకించారు. అపోజిషను ఎప్పుడూ కూడా ఒకప్రక్క డెవలప్‌మెంటు కార్యక్రమాలు కావాలి, దేశం అభివృద్ధి చెందాలంటూ రెండవ వైపు నుంచి పన్నులు మాత్రం పెరగకూడదని ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన సమంజసముగానే ఉంటుంది. పన్నులు వద్దంటే ప్రతివారికి సంతోషమే. కాని దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పన్నులు వేయాలి. మనకు అందరికీ తెలిసిన విషయమే, భూమిశిస్తు 25 కోట్లు రూపాయలు తిరిగి ఇవ్వవలసి వచ్చింది. దానిని మనం ఏదో ఒక పన్ను రూపంగా వసూలు చేసుకుంటేనే తప్ప మన రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేము. మనకు నాగార్జునసాగరు ప్రాజెక్టుగాని ఇతర ప్రాజెక్టులుగాని కావాలంటే డబ్బు అవసరం. అందరికీ తెలుసును. ప్రభుత్వ వ్యయం ఎక్కువగా పెరిగి పోతోంది. ఈ సమయంలో మనం ఏమి చేయాలి? ఏ దేశంగాని, ఏ రాష్ట్రంగాని ముందుకు పోవాలంటే డబ్బు కావలసినదే. డబ్బు లేకుండా ఏ పని చేయలేము. అందువల్ల పోయినదానిని భర్తీ చేసుకొనడానికి చిన్న చిన్న పన్నుల రూపంగా మనం ఏ విధముగా చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. స్టాంపు డ్యూటీ గురించి ఇదివరకు ఎప్పుడో పూర్వకాలంలో చేసిన యాక్టు యిది. దానిని కొంచెం మార్పు చేసుకుంటున్నాము. అంతకంటే ఏమి లేదు. ఈ Acts ఉమ్మడి మద్రాసులో వున్నప్పుడు తయారు చేయబడినవి. మద్రాసు వారు ఈ act ను మార్చుకొన్నారు. మనము కూడ మార్చుకొనడము చాల అవసరము. సాధారణముగా డబ్బు వున్నవారే భూములు కొంటారు. ఒక సంవత్సరములో రైతులకు లాభాలు వస్తే వారు ఈ డబ్బును తమవద్దగర పెట్టుకోరు. వారు వెంటనే పొలాలు కొనడమో, లేక భవనాలు కొనడమో చేస్తారు. డబ్బువుంచి ఆస్తులను కొనుక్కోవాలని అనుకొనేటప్పుడు ప్రభుత్వానికి కూడ కొంత చెల్లించడములో తప్పు ఏమిటి అని అడుగుతున్నాను. భూమి ధర ఇదివరకటికంటె అనేక రెట్లు పెరిగినదని తెలుసు. ఇదివరకు మెట్ట ఎకరము రు 100/-లకు వచ్చేది. అదే ఇప్పుడు వాణిజ్య పంటలు వేసుకొని పండించడము వచ్చిన తరువాత ఇదివరకు రు. 100లు వున్న ఎకరము 4,5 వేల రూపాయల వరకు పెరిగిపోయినది. 4,5 వేలు రూపా

యలు పెట్టి ఎవరుకొంటారు డబ్బు వున్న వారు కొంటారు. ఎక్కువగా డబ్బు ఖర్చు పెట్టి పొలము కొనేటప్పుడు ప్రభుత్వానికి కొద్దిగా పన్ను రూపముగా కొంత డబ్బు ఇవ్వడములో ఆక్షేపణ వుంటుందని అనుకోను. ఈ బిల్లులో రు. 3లు వున్నది రు 4.50 పైసలు చేస్తున్నారు. 5 పైసలకు ఎక్కువ వుంటే 10 పైసలు చేయాలన్నారు. 50 శాతమే increase చేయాలని అన్నారు. పేద ప్రజల మీద పన్ను భారము ఎక్కువవేసి వారిని పీడించాలనే ఉద్దేశ్యముతో వేయలేదు. ఒక కోటి రూపాయల కంటె ఎక్కువరాదని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులతో ఇలాంటి పన్నులు వేసుకొంటే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొనలేము. పాత స్టాంపులు కొనేటప్పుడు వెనుక తేదీలు వేసి registration చేసుకొంటారు ఆ వెనుకటి పాత స్టాంపులను కొనేటప్పుడు పార్టీలు ఎక్కువ డబ్బు పెట్టికొంటారు. ప్రతి సంవత్సరము స్టాంపు వెండార్సు ప్రభుత్వానికి ఒక లెఖ్ఖ ఇవ్వాలి ఎన్ని స్టాంపులు అమ్మినది అనేది. లేకపోతే ఎక్కువ ధరకు అమ్ముకొనేది ప్రభుత్వానికి రాకుండా పోతుంది. దానిని ఆపవచ్చును ఆ విధంగా చేస్తే అని మనవిచేస్తున్నాను.

రిజిస్ట్రేషను విషయములో సబ్-రిజిష్ట్రారు గాని, staff గాని నూటికి ఇంత అని ఏదో తీసుకొంటారు. అది జరిగిపోతున్నది. దానిని కంట్రోలు చేయాలి. ఇటువంటి పన్నులు ఎక్కువ చేసినపుడు న్యాయముగా చేస్తున్నాము అని ఋజువు చేయడానికి రిజిస్ట్రేషన్ డైములో ఆఫీసులో వారు లంచమును తీసుకొనేది అరికట్టడము చాల ముఖ్యమని మనవిచేస్తున్నాను. రిజిష్ట్రేషనులో ఒక పార్టీ స్టాంపు కొని ప్రభుత్వానికి ఫీజు కడతారు. పొలము అమ్మేవారు, పొలము కొనే వారు రెండు పార్టీలు కనుక వారిద్దరు చెరి సగము పెట్టుకొంటే ఒకరిపైనే భారము వుండదు. అది కూడ ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతిపక్షము వారు చెప్పిన వ్యతిరేకతను వ్యతిరేకిస్తూ నేను ఈ బిల్లును support చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, గౌరవసభ్యులు 2 పార్టీలు పెట్టుకోవాలని అన్నారు. మూడు వాటాలు చేసి గవర్నమెంటు కూడ పెట్టుకొంటే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్):—అధ్యక్షా, Stamp duty ని పెంచే బిల్లును ప్రతిపాదించారు. రాష్ట్రములో ప్రజల ఆర్థిక, జీవిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఈ బిల్లును ఇప్పుడు తీసుకుని వచ్చే సమయము కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. 50% increase చేస్తూన్నట్లు చెప్పబడినది. ఈ సందర్భములో మంత్రిగారు ఇతర రాష్ట్రాల పోలికను తీసుకుని వచ్చి ఇది చాల చిన్న బిల్లు అని చెప్పి తేలికగా approve చేయించు కోవాలని చూస్తున్నట్లు కన్పిస్తున్నది. దేశములో 7,8 రాష్ట్రాలలో కాంగ్రేసేతర మంత్రి వర్గాలు ఏర్పడినవి వారు తక్షణ చర్యగా ప్రజలపైన భారాన్ని పెంచే పద్ధతిలో కాకుండా పేదవారి, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితులు, జీవిత పరిస్థితులు మెరుగు పరచడానికి, వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి తప్పించడానికి కావలసిన పద్ధతిలో బిల్సును తీసుకుని వచ్చి పన్నులను పెంచడము జరిగింది తప్ప మరొకటి ఏమీ కాదని మనవిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాల మంత్రి వర్గాలు వారి ప్రజలకు ఏ విధంగా సౌకర్యాలు కలుగచేయాలని

ఆలోచన చేస్తూ వుంటె మన మంత్రి వర్గము మన ప్రజలపైన ఏ రకముగా పన్నులు వేయాలి. ఎంత వేయాలి అనే ఆలోచన చేయడము జరుగుతున్నది. జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతూవుంటే వాటిని అరికట్టడానికి గాని, రిజిష్ట్రారు ఆఫీసులో లంచగొండితనము పెరుగుతూ వుంటే దానిని అరి కట్టడానికి చర్యలు తీసుకోకుండా ప్రజల మీద ఏ విధంగా భారమును మోపాలి అనే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టముగా అర్థమవుతున్నది. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మార్కెటులో stamps చాల తక్కువగా వున్నవి ఒక్కొక్కప్పుడు దొరకడము లేదు చాల ఇబ్బందులకు గురి కావలసివస్తున్నది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు అనుకొంటాను చెప్పారు. Stamps అవసరం లేకుండా white paper పైన registration fees కు ఏ విధంగా రసీదు ఇస్తున్నారో అలాగే ఆ stamp కు సరిపోయిన డబ్బు తీసుకుని రసీదు ఇస్తే బాగుంటుంది. అది కూడ ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక ఎకరము రేటు 3 వేలు, 4 వేలు వుంటే under valuation చేసి, ఏ 1500, 2000 రూపాయల కో stamp పెట్టి registration చేసుకొనడము నూటికి తొంబది గ్రామాలలో జరుగుతున్నది. ప్రభుత్వాన్ని మోసము చేయడము తప్ప మరొకటి కాదు. సామాన్యముగా ఇళ్లు మార్పిడి సందర్భములో అలా జరగడములేదు. Court fee రూపాయ స్టాంపు పెట్టడములో ఆచరణలో కొంచెము కష్టముగా వుంటున్నది. విద్యార్థులు ఏ certificate కోసమో court fee stamp రూపాయది అంటించడము కష్టముగా వుంది. కొన్ని పరిమితులు పెట్టి, ఈ విషయాన్ని పునఃపరిశీలన చేయ వలసిన అవసరము వున్నదని మనవిచేస్తున్నాను. 50% increase చిన్న విషయముగా కన్పించవచ్చు. భూమిశిస్తును పెంచుతున్నాము. అన్ని వస్తువుల ధరలు పెరుగు తున్నవి. ఇతర రాష్ట్రాల్లోని కాంగ్రేసేతర మంత్రివర్గాలు చేస్తున్న మంచి పనులను ఉదాహరణగా తీసుకుని, చిన్న, మధ్యతరగతి ప్రజలను ఆర్థిక ఇబ్బందులనుంచి విముక్తి చేయడానికి కృషిచేయాలి తప్ప భూమిశిస్తులు పెంచడము ద్వారా మార్గము కాదని చెబుతూ, మొత్తము మీద ఈ బిల్లును వ్యతిరేకిస్తూ, అసలు మొట్టమొదటనే ఉపసంహరించుకొనడము మంచిది అని చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం ఈ విధంగా వున్నదా అనేది నా మొట్టమొదటి ప్రశ్న. ఇప్పుడు ఈ బిల్లు ద్వారా ప్రజలపై దాదాపు 2 కోట్ల 50 లక్షల రూపాయల భారాన్ని వేస్తున్నాము.

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు వచ్చేది ఒక కోటి మాత్రమే.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇదివరకు అదనపు భూమిశిస్తు విషయంలో కూడా 5 కోట్లు అనుకొంటే 8 కోట్లవరకూ పోయింది. ఈ బిల్లువల్ల మా అంచనా 2 కోట్ల 50 లక్షలు వస్తుందని మా అంచనా. ఇంత పెద్ద భారాన్ని వేసేటప్పుడు మనం చేయవలసినవన్నీ చేశామా అనేదిముందు ఆలోచించాలి. ఇప్పుడు రిజిస్ట్రేషన్ వ్యవహారంలో జరుగుతున్న under value సరిదిద్దగలిగితే ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం వున్నదా అని ఆలోచించాలి. Administration సక్రమంగా వుం

చేయగలిగినదంతా చేసి తరువాత ప్రజలమీద వేస్తే వేయవచ్చు కాని అదేమీ చేయకుండా ఈ విధంగా భారం పెంచుకొంటూ పోతామని చెప్పటం సరైనదికాదు. అది పరిపాలన అసమర్థతను చక్కని కారణంగా మాత్రమే వుంటుంది. ఇప్పుడు ఏ సబ్‌రిజిష్ట్రారు ఆఫీసుకుపోయినా fees 10 రూపాయలు అయితే పై ఫీజ్ యింకో 10 రూపాయలు ఇస్తే కాని దాక్యుమెంటు రిజిష్టర్‌కాదు. డాక్యుమెంటు ఎంత under value చేసినప్పటికీ అక్కడున్న officer కు పై fees ముట్టజెపితే ఆ డాక్యుమెంట్ రిజిష్టరు అవుతుందనేది యథార్థ విషయం. అటువంటి వాటిని సరిదిద్దలేకపోతున్నాము. ఇటువంటి వాటిని ఎంత త్వరగా అరికట్టగలిగితే అంత త్వరగా పరిపాలన చక్కబడటానికి అవకాశం వుంటుంది. మంత్రిగారు మద్రాసు, కేరళలను ఒక ఉదాహరణగా మాత్రమే చెప్పారు. ఇంకేమైనా చెబుతారేమో పోల్చి చూసుకొని మనం ఎందులోనైనా తక్కువ వేస్తున్నామో చూడాలనుకొన్నాము. ఎక్నాలెడ్జ్ డెబిట్స్ గురించి చెబుతూ కేరళలో 15 పైసలైతే మద్రాసులో 20 పైసలు అయితే మనం 10 పైసలలో వున్నాము కనుక దానిని 20 పైసలు చేస్తే ఏమైందన్నారు. అంతేకాని కన్వేయన్స్ డీడ్ అయితే అక్కడ ఎట్లా వుంది. మన స్టేట్‌లో వుంది. గిఫ్ట్ డీడ్ అయితే కేరళలో ఎంత వుంది. మద్రాసులో ఎంతవుంది. ఇక్కడ ఎంత వుంది. అదేవిధంగా ఎక్స్‌ఛేంజ్, సెటిల్‌మెంట్ డీడ్ ఇవన్నీ అక్కడవీ, ఇక్కడవీ ఇస్తే కంపేర్‌చేసి చూసుకోడానికి అవకాశం వుండేది. ఇక, స్టాంప్ డ్యూటీ గురించి ఎంత తక్కువ చెబితే అంతమంచిది. నేను ఎడ్వకేట్‌గా వున్నప్పటి అనుభవం, ఇప్పటి అనుభవం ఏమిటంటే stamps ఎక్కడా దొరకవు. Black market లో కొనుక్కోవాలి. ప్రభుత్వానికి కాగితం కరువా అచ్చువేసే మిషనరి అరిగిపోతుందా ఎక్కడ లోపం వున్నదో పరిశీలించి ఎందుకు సరిచేయరు ?

శ్రీ వి. బి. రాజు :—ఇదంతా నాసిక్ ప్రింటింగ్ ప్రెస్.

శ్రీ పి. సుబ్బయ్య:— Justice ను ఎక్కువ ధరకు కొనుక్కోవలసివస్తున్నది. న్యాయాన్ని black market లో కొనుక్కొనే పరిస్థితి వస్తున్నది. నాన్‌జ్యుడిషియల్ స్టాంప్స్ పరిస్థితి కూడా అట్లాగే వుంది. ఈ భారం అంతా పెద్ద వారి మీద, కోటీశ్వరుల మీద పడుతుందంటే ఆలోచించవచ్చు. వ్రాసి ఇచ్చేవాడు stamps తెచ్చుకోవాలి. 500 రూపాయలు నాకు అప్పు కావాలంటే నేనే stamps తెచ్చుకోవాలి. అదేవిధంగా registration విషయంలో కూడా చిన్నవాడే ఎంతో బాధ పడుతున్నాడు. అతనిపై పెద్ద ఎత్తున భారం పడుతున్నది. ఒక ప్రక్క అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వాటికీ, దీనికి సంబంధం ఏమిటని అడగవచ్చు. ఇదంతా విషస్ సర్కిల్. తాను కొనుక్కొనే వస్తువుకు ఎక్కువ ధర పెట్టినప్పుడు తాను produce చేస్తే article పై ఎక్కువ ధర రావాలని కోరలేడు. కనుక ఇదంతావిషస్ సర్కిల్ కదా ! లూప్‌హోల్స్‌ప్లగ్ చేసి, under valuation, supply of stamps ఇవన్నీ సరిచేయగలిగితే ప్రభుత్వం అనుకొనే కోటి రూపాయలు వస్తుంది. అప్పుడు ఈ బిల్లే అవసరములేదు. ప్రతిపక్షము. ప్రభుత్వ పక్షము ఏకగ్రీవంగా చేసి బిల్లు ఏదైనావుందంటే ఇదొక్కటే. ఏదో ఇతర రాష్ట్రాలలో పెంచారు కాబట్టి మనంకూడా పెంచామని justify చేసుకోవటం సరికాదు. ఇతర

రాష్ట్రాలలో రైతుమీద పన్ను లేకుండా చేస్తున్నప్పుడు మన ప్రభుత్వం ఎందుకు చేయదు ?

శ్రీ వి. బి. రాజు :—ఎక్కడ చేస్తున్నారు ?

శ్రీ పి. సుబ్బయ్య :— మద్రాసువారు, కేరళవారు, మైసూరువారు ఆ విధంగా బిల్లు తీసుకువస్తున్నప్పుడు మీరు కూడ ఎందుకు చేయకూడదు ? ప్రభుత్వానికి సరియైన ఆలోచన కూడా లేదు. ఏదో statement ఇచ్చారు. 10 రూపాయలు శిస్తు కట్టేవాళ్లను మినహాయించేటట్లుగా, ఇప్పుడు ఉండే అధిక ధరలలో ఇది ఏమి ఉపయోగపడుతుంది ! అందులో 40 లక్షలమందికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఇది చాలా exaggeration గా ఉన్నది. కనుక మీరు దీనిని దీర్ఘంగా ఆలోచన చేయండి. ఈ బిల్లు తీసుకొనేముందుగా ఈ బిల్లును public opinion కు పంపించినట్లయితే, ఇది నిలవదు. ఇప్పటికే వాళ్లు పడేటటువంటి బాధలు ఆర్థిక దుస్థితి చెప్పడానికి వీలులేదు. అటువంటప్పుడు, ఇది ఇంకా చాలా భారంగా ఉంటుంది వారికి, దీనిని ఎవరు కూడా ఆమోదించరు, గౌరవసభ్యులు అందరుకూడా తమ నియోజకవర్గములకు పోయినప్పుడు, దీని ఫలితంగా వచ్చేటటువంటి పరిస్థితి అంతా public opinion గా మార్చుకొన్నప్పుడు, ఈ బిల్లు తీసుకురావలసిన పరిస్థితే ఉండదు అని నేను మనవి చేస్తున్నాను. ఇది ఏ మాత్రము ప్రజామోదము పొందలేనటువంటిది మనమేదో ఆర్థిక చిక్కులలో పడ్డామని ఏదారిపడితే ఆ దారి పోయినట్లయితే, మనకు ఇష్టము వచ్చినట్లు చేసినట్లయితే ఈ విధంగా, దీనివలన చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. Therefore. we have to think over. We have to look back. look forward and study the presest situation: and then on'y pilot the Bill. This is a matter which we have to consider severl times: or else- the impact and incidence does not fall upon them only. It is a vicious circle. It revolves, and revolves and finally hits everybody. ఏదో మనవాళ్లు అంటూ ఉంటారు, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొని ఏమి లాభమని. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు This may be the last straw on the camel's back ఆ విధంగా లేకుండా చేయండి. కనుక దీనిని withdraw చేసుకొంటె చాలా మంచిది.

తరువాత Sub Registrar's Office లో జరిగే వ్యవహారాన్ని ఒక C.I.D. probe చేసి పరిశీలనచేస్తే గాని లాభము లేదు. ఇప్పుడు ఉండే trend లో ఏమి చేసిన లాభము లేదు. అక్కడ జరిగే అక్రమాలను అరికట్టడానికి ఎందుకుగాను పూనుకోరు. దానిని ఒక C. I. D. probe చేసి కనుగొనవలసిన అవసరమున్నది దీనిని ఎక్కడో ఒకచోట begin చేసి దానిని end చేయవలసిన అవసరమున్నది. అసలు మీరు beginning అనేదే చేయకపోతే ఏమి ప్రయోజనము ? వీటిని గురించి మేము ఎన్నో ఆర్జీలు concerned officer కు పెట్టాము. ఆ officers అంటారు ఎందుకండి మీరు సరుబాటు కాకూడదు అని, సర్దుబాటుకావడానికి వీలులేదు అంటే "your allegations are not proved" అని మాకు reply వస్తుంది, ఇక దానిపైన మేము ఏమి చేయాలో అర్థం కాదు. అందువల్ల ఈ బిల్లును తీసుకురావలసిన అవసరం

లేకుండా, డబ్బును ఇతరత్రా రాబట్టడానికి వీలున్నప్పుడు, ఈ బిల్లుయొక్క అవసరం లేదు. కనుక ఈ బిల్లును తీసుకురాకుండా ఉంటె చాలా మంచిదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి. సత్యనారాయణ (పొందూరు):—అధ్యక్షా, ఈ Stamp Duty Bill ఈ పరిస్థితులలో పెంచడం చాలా విచారకరము. ఎందుచేతనంటె, ప్రస్తుతం మన దేశములో ఎదుర్కొంటున్నటువంటి ఆహార సమస్య చాలా ఆందోళనకరంగా ఉన్నది. అటువంటి క్లిష్ట పరిస్థితులను గమనించకుండా, కేవలం పన్నులు పెంచడమే ప్రభుత్వము యొక్క విధిగా కన్పడుతున్నది. ముఖ్యంగా ఆహారసమస్య గురించి ఆలోచన చేయండి. ఇక స్టాంపులు చూస్తామా అంటె, స్టాంపులు దొరకడం లేదు. సుబ్బయ్యగారు చెప్పినట్లు, మీకేమి కాగితాలు లేవా, లేక అచ్చు మిషన్లు లేవా ! Stamp Vendors ను అడిగితే, వాళ్లు అంటారు, మేము minimum ఇన్ని అమ్మాలని ఉన్నది, ఇంతకంటె ఎక్కువ అమ్మడానికి వీలులేదని, మొదట ఆ స్టాంపులు వారి వద్దకు రాగానె, ఎవరిపేరటో అవి ఖర్చు వ్రాసేస్తారు. అక్కడనుంచి black market మొదలవుతుంది. అయిదు రూపాయల స్టాంపుకు, 15 రూపాయలు ఇస్తేగాని దొరకడం లేదు. ఇక అధికారపక్ష సభ్యులు అన్నారు, Stamp duty కొనుకొనే వాళ్లే కదా భరిస్తారు అని. వారి ప్రాంతములో ఏమోగాని, మా ప్రాంతములో అమ్ముకొనేవాళ్లు, కొనుకొనేవాళ్లు ఇద్దరూ భరిస్తారు. ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. ఇప్పుడు ఉన్న క్లిష్ట సమయంలో అసలు Stamp duty పెంచడం చాలా విచారకరము. కాబట్టి ఈ బిల్లును withdraw చేసుకోవాలని నేను కోరుతున్నాను. ఇక ఆహార సమస్య చూడండి. మొన్ననే కలెక్టరు వద్దకు వెళ్లి అడిగాము; ఆహార పదార్థాల supply గురించి. ఇప్పుడు procurement ఏమీ దొరకడం లేదు, ఎపుడు దొరికితే అప్పుడు చేస్తామని అన్నారు. ఏదో సామెత చెప్పినట్లు, ఇల్లు కాలిపోతూఉంటే, నుయ్యి త్రవ్వి నీళ్లు ఇస్తాను అన్నట్లు ఉన్నది. ప్రజలు చచ్చిపోతూఉంటె, తరువాత ఎప్పుడో తెచ్చి supply చేస్తాము, అంతవరకు ఆగండి అంటున్నారు. ఇదివరకు రెవిన్యూ మంత్రిగారు చెప్పారు, మేము rationing అన్ని కొట్టేశామని. కాని మేము ఇంటికి వెళ్లేసరికి, మళ్లీ procurement చేయాలని మాకు ఉత్తరువులు వచ్చాయని Collectors ఉత్తరువులు చూపిస్తారు. ఇది చాలా విచారకరము. ఒక మంచి పని చేసి నాలుగు చెడుపనులు చేసినా మిమ్ములను అడిగేవాళ్లు ఉండరు. కాని ఎప్పుడు చూసినా పన్నులు వెయడమే విధిగా పెట్టుకొన్నారు. కాని అవి ఎంతవరకు ఆచరణయోగ్యం అనేది ఆలోచన చేయడం లేదు. అధిక పన్నులు వేసినా, ఎన్ని కోట్లు మీకు వచ్చాయి. మా ప్రాంతాములో గవర్నమెంటు గ్రామాలకంటె, ఎస్టేటు గ్రామాలే ఎక్కువగా ఉన్నాయి. మొదట 5 రూపాయలు కడుతూఉంటె ఇప్పుడు 32 రూపాయలు, దానిమీద land cess education cess , అంతా కలసి 35, 36 రూపాయలవరకు పెరగిపోతూ ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో ఇంక పన్నులు వేయడం ఏమిటంటే చాలా విచారకరము. అసలు అసెంబ్లీకి రావడంతోనే, కార్యక్రమము ఈ పన్నులు వేయడంతోనే

ప్రారంభమవుతున్నది. ఇది ఎంతవరకు ఆచరణ యోగ్యంగా ఉంటుందో చూడడం లేదు. మద్రాసు ప్రభుత్వము చూడండి, వారు మేము ఆహార సమస్యను పరిష్కారం చేసేవరకు, ఆహారాన్ని అందరికీ supply చేసేవరకు మేము జీతాలు గాని ఏమి గాని పుచ్చుకోము అని ప్రకటన చేశారు. అక్కడ 62 పైసలకు అమ్ముతున్నారు. కాని ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో మనకు ఎక్కువ ఆహార సంపద ఉన్నప్పటికీ, ఇన్నో ఇతర రాష్ట్రాలకు పంపించగల పరిస్థితిలో ఉన్నప్పటికీ, ఇక్కడ ప్రజలకు తిండిలేక బాధపడవలసినటువంటి గతి పట్టింది. ఇది ఎంతో విచారించవలసిన విషయము. ఎక్కడో కేరళ, మద్రాసు, బీహారు రాష్ట్రాలకు పంపకాలు చేస్తున్నారుగాని ఇక్కడ ప్రజల గతి చూడడం లేదు. శ్రీకాకుళంజిల్లాలో చూడండి ఎటువంటి ఘోరపరిస్థితి ఉన్నదో. దానితోపాటు ఈ పన్నులు విధించడం జరుగుతున్నది, తరువాతను loans ఇచ్చినారు. ఈ Revenue Department కు పనిలేదు. loans మీద పడినారు. పది సంవత్సరములనుంచి రైతులను అడగడం జరగలేదు. కాని ఇప్పుడు ఒకేపర్యాయం పదిసంవత్సరాలది ఇవ్వాలని అంటున్నారు. దీనికి Village officers ను పట్టుకొని వారిని బాధిస్తున్నారు. వారు వసూలు చేయక పోతే వారిని suspend చేయడము, తరువాత dismiss చేయడము జరుగుతున్నది. Revenue Inspectors, Tahsildars. Collectors వీరందరూ పెద్ద ఆఫీసర్లు ఉండగా, వీరికేమీలేదు బాధ్యత. 30 రూపాయలు జీతము తీసుకొనే village officers మాత్రం వీరికి దొరికినారు. ఇటువంటి అక్రమాలు జరుగుతున్నాయి. కనుక ఈ విషయాలన్నీ బాగుగా ఆలోచించి ఇప్పుడు ఈ Stamp duty బిల్లును వెంటనే withdraw చేసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. రామిరెడ్డి (దుగ్గిరాల):—అధ్యక్షా: ఈవేళ రివిన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లు చూస్తూఉంటే, మనము ప్రతిసారికూడా పన్నులు పెంచుకుంటూ ఉండడం తప్పితే అది ఆచరణలో సరిగా జరుగుతుందా లేదా అనేది చూడడం లేదు. దేనికయినా స్పష్టమైన విధానాన్ని, ఆచరణయోగ్యమైన విధానాన్ని రూపొందించు కోవాలి. ఉదాహరణకు, ఇదివరకు entertainment tax పెంచుకొని ఉన్నాము. కాని లెక్కల ప్రకారం చూస్తే, మనము ఎంత పెంచామో, దానికి తగినటువంటి income ప్రభుత్వానికి లభించడంలేదు. అంతకంటె తగ్గిపోయింది. మనము ఇదివరకు పెంచినదానికంటెకూడా incomes proportionate గా తగ్గిపోతున్నాయనేది చూస్తే, మనము పెంచుతున్నటువంటి పన్నులకు ప్రజాసామాన్యము కానివ్వండి, లేక అక్కడ ఉన్నటువంటి అధికారులుకానివ్వండి, ఏదో ఒకవిధముగా avoid చేయాలనే ఉద్దేశ్యము వారికి ముఖ్యముగా కలుగుతున్నది. దానికి అధికారుల, లేక పెత్తనందార్ల ప్రమేయముకూడా ఎక్కువగా ఉండడం దీనికి అనర్థకము అనేది మాత్రం స్పష్టము. అందుచేత దీనిలో లోపాలు సరిచేస్తే ఇవాళ ఈ enhancement చేయాల్సిన అవసరం కూడ కనపడదు. ఇప్పుడు గ్రామాలలో రిజిస్ట్రేషన్‌కు స్టాంప్స్ దొరకడం లేదు.

కారణం ఏమిటి? Stamp vendors ను ఏర్పాటు చేసియున్నారు. వారుగాని లేక డబ్బు ఉన్న పెత్తందార్లు గాని యీ స్టాంపు కొని దాచి, తరువాత డబల్ రేటుతో మార్కెటులో అమ్ముతున్నారంటే చాల శోచనీయమైన విషయం. ఆ విధమైన పరిస్థితిని తప్పకుండ check చేసి నివారించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఆ పరిస్థితి తొలగించకుండ enhancement చేసినప్పటికీ, స్టాంపులు ప్రజాసామాన్యానికి దొరకకుండ యిబ్బందులు పడవలసివస్తుంది. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు వారికి కావలసిన స్టాంపు అక్కడే రసీదుద్వారా యిస్తే వారు వెండార్సు వద్దకు వెళ్ళి నానా బాధలు పడి డబల్‌రేట్సు పే చేసి తీసుకోవలసిన అవసరం లేకుండా ఉంటుంది. వారికి కావలసిన స్టాంపు రిజిస్ట్రార్సు ఆఫీసులో తీసుకొనడానికి అవకాశం ఉంటుంది. ఆ విధమైన సౌకర్యం మద్రాసులో ఉన్నట్లు తెలుస్తోంది. అది మనవద్దకూడ కలుగజేస్తే అన్నివిధాల లాభదాయకంగా ఉంటుంది. ఆ విధంగా చేస్తే వెండార్సుకు కమీషన్ యివ్వకుండ అంత మొత్తం గవర్నమెంటుకే వస్తుంది. source of income గవర్నమెంటుకు పెరుగుతుంది.

ఇదివరకు యీ Stamp writers Association form చేసి వ్రాసేందుకు లైసెన్సు యిస్తామన్నారు. కొంత డబ్బు కలెక్టుచేసి, పరీక్షలు పెట్టి, వ్రాసేందుకు లైసెన్సు ఇస్తామని గవర్నమెంటు చెప్పారు డబ్బు కలెక్టుచేశారుగాని ఇంతవరకు పరీక్షలు లేవు; లైసెన్సు లేవు. అదికూడ ఆలోచించి తొందరలో ఏర్పాటుచేస్తే కొంతమందికి జీవనోపాధికూడ కలుగజేసినట్లవుంది. Eductional qualifications నిర్దేశిస్తే కొందరికయినా unemployment లేకుండాపోయి ఆ విధంగా మేలు చేకూరుతుంది.

Undervaluation అనేదికూడ ఉన్నవారికే అది వప్పుకుంటున్నారు తప్పితే సామాన్యపౌరులయితే వారు కొన్నరేటుకే తప్పకుండ స్టాంప్‌డ్యూటి పెట్టాలని రిజిస్ట్రార్సు ఆఫీసుల్లోవారు నిర్దేశిస్తున్నారు. ఆ విధంగా మన ప్రభుత్వంలో ఉన్నవారికి, పెత్తందార్లకు ఉపయోగం జరుగుతోంది గాని సామాన్యప్రజలకేమీ లాభించడం లేదు. అది పోవాలంటే ఆయా ఏరియాస్‌లో పొలానికిగాని, స్థలానికిగాని సబబురేటు నిర్ణయించడం కూడ ప్రభుత్వం చేస్తే అందరికీ న్యాయం జరుగుతుంది. పన్నులు వేసుకోవలసినదే, ప్రయోజనాలు అందరూ అనుభవించవలసినదే. కాని వేసిన పన్నులు అందరిపట్ల సరిగా అమలుజరుగుతున్నదా లేదా, లోపాలు ఎక్కడ జరుగుచున్నవి, ఎట్లా సర్దుబాటు చేసుకోవాలి అనేది మనం పదే పదే ఆలోచించుకోవాలి. ముఖ్యంగా రిజిస్ట్రార్సు ఆఫీసుల్లో చూస్తే లంచం యిస్తున్నామనేది మనకు తెలియకుండానే ఒక విధమైన నిర్ణీత కార్యక్రమంలా జరిగిపోతోంది. స్టాంప్‌డ్యూటీ ఉన్నట్లే అది కూడ ఉంటోంది. ఇప్పుడు యీ రేటు పెంచితే వారు లంచంకూడ పెంచవచ్చును. ఆ విధంగా రిజిష్టరు చేయించుకునేవారికి యింకా భారం పెరుగుతుంది. ఇవన్నీ నిఘా సంఘాలు వేసి కొంతమంది మీదైనా చర్య తీసుకుంటే తప్పకుండ సరైన మార్గంలోకి

రాగలుగుతారు. వారు లంచాలకు అలవాటుపడ్డారు. Stamp duty లో 50% తగ్గించుకుంటే 50; 50; షేరు అని ఆ విధంగా రిజిష్టరుచేస్తూ వస్తున్నారు. ఈ అక్రమ పద్ధతులు తొలగిస్తే గవర్నమెంటుకుకూడ ఆదాయం పెరుగుతుంది. ఈ డిపార్టుమెంటులోనేకాదు. ప్రతి డిపార్టుమెంటులోనూ చూడాలి—entertainment tax ఉన్నది, sales tax ఉన్నది, income tax—యివన్నీ ఉన్నవి. వీటన్నింటిలో మనం ఎప్పటికప్పుడు వెంచే taxes సక్రమంగా ప్రభుత్వానికి రావడంలేదు; పైగా లోటు కనిపిస్తోంది. ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని ఆఫీసుల్లో జరిగే అక్రమాలు, స్టాంపు వెండార్ల చర్యలు దృష్టిలో పెట్టుకొని, సామాన్య ప్రజలందరికీ ఈ స్టాంపులు అందుబాటులో ఉండేట్లుచేసి, ఆఫీసుల్లో లంచగొండితనం తగ్గించాలని మనవిచేస్తూ నాకు సమయం యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

The House then adjourned till Half-Past - Eight of the Clock on Monday, the 19th June. 1967



రాగలుగుతారు. వారు లంచాలకు అలవాటుపడ్డారు. Stamp duty లో 50% తగ్గించుకుంటే 50; 50; సరి అని ఆ విధంగా రిజిష్టరు చేస్తూ వస్తున్నారు. ఈ అక్రమ పద్ధతులు తొలగిస్తే గవర్నమెంటుకు కూడా ఆదాయం పెరుగుతుంది. ఈ డిపార్టుమెంటులోనే కాదు. ప్రతి డిపార్టుమెంటులోనూ చూడాలి entertainment tax ఉన్నది, sales tax ఉన్నది, income tax ఇవన్నీ ఉన్నవి వీటన్నింటిలో మనం ఎప్పటికప్పుడు పెంచే taxes సక్రమంగా ప్రభుత్వానికి రావడంలేదు; పైగా లోటు కనిపిస్తోంది. ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని ఆఫీసుల్లో జరిగే అక్రమాలు, స్టాంప్సు వెండార్ల చర్యలు దృష్టిలో పెట్టుకొని, సామాన్య ప్రజలందరికీ ఈ స్టాంపులు అందుబాటులో ఉండేట్లు చేసి, ఆఫీసుల్లో లంచగొండితనం తగ్గించాలని మనవిచేస్తూ నాకు సమయం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

The House then adjourned till Half-Past - Eight of the Clock on Monday, the 19th June, 1967